గురువారం
25.9.2025
సంపుటి : 22
సంచిక : 06
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.: Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

### హెచ్‌సీఏ హెల్త్‌కేర్' సంస్థ జిసిసి ప్రారంభం

### హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ):**హైదరాబాద్‌ను 'గ్లోబల్‌హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వసంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలోప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్'సంస్థ గ్లోబల్ క్యాపబిలిటి- సెంటర్ (జీసీసీ)నుఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో ➤ 2వ పేజిలో..

## ఉప్పాడ మత్స్యకారుల
# సమస్యలపై దృష్టి

- మత్స్యకారులు, అధికారులు, నేతలతో కమిటీ
- అసెంబ్లీ కారణంగా ఇప్పుడే రాలేపోతున్నా
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి



**అమరావతి,** ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కారం అన్వేషిం చాలని ఆదేశించానని పవన్ తెలిపారు. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలను. ప్రస్తుతం శాసనసభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నాను. వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నాను. ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించాను. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీష్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనిలో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణ యించాం. సమస్యల పరిష్కారంతోపాటు జీవనోపాధి మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుంది. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుంది. మత్స్యకారుల సమస్యలను అధ్యయనం ➤ 2వ పేజిలో..



**ఉప్పాడ మత్స్యకారుల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, వాటి పరిష్కారానికిగాను ఉన్నతాధికారులు, మత్స్యకార ప్రతినిధులు, నాయకులతో కమిటీ ఏర్పాటు చేస్తామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని అన్నారు. మత్స్యకార కుటుంబాల కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా ... నేరుగా అక్కడికి రాలేకపోతున్నానని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు.**

### హిందూపూరంలో
## చేనేతలకు భరోసా

- ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ
- స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంజూరు
- ఎమ్మెల్యే బాలకృష్ణతో కలసి సమీక్షించిన మంత్రి సవిత



ం):హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దు స్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలాకేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మందినేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలోఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ➤ 2వ పేజిలో..

### అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై
## న్యాయ విచారణ

### రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ డిమాండ్



**న్యూఢిల్లీ, ):**అహ్మదాబాద్‌లో జరిగిన 171 విమాన ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడిని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఎఫ్ఐపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ రాసింది.



### ఉరి తీస్తున్నారంటేనే
## అత్యవసర కేసు

### మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం
### సుప్రీం కోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,** :అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని

## అమరావతిపై వైకాపా కుట్రలు

- మూడు రాజధానుల పేరిట ముక్కలు
- వారి విధ్వంసాన్ని సరిచేస్తున్నా
- త్వరగా..వేగంగా పునర్నిర్మాణ పనులు
- అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారాయణ

**అమరావతి, ం):**అమరావతిలో వైకాపా కుట్రల వల్లజరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదని, అందుకే మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లనుతొలగించేందుకు రూ.30 కోట్లు- ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే,ఎమ్మె ల్సీ, జడ్జీల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నా యన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు ➤ 2వ పేజిలో..



### బీహార్ ఎన్నికలతో మోడీ
## పాలనకు ముగింపు

- అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు
- నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి
- ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే



**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజే షన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ➤ 2వ పేజిలో..

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్



- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కెటిఆర్ భరోసా

**హైదరాబాద్,** వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. ➤ 2వ పేజిలో..

### బిజెపి క్రమంగా
## బలపడుతోంది



- అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

**హైదరాబాద్, (నినాదం):**తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక ➤ 2వ పేజిలో..

Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం
25.9.2025

## బిజెపి క్రమంగా బలపడుతోంది

అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొంకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

## బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు హాజరయ్యారు. జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

## గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్

హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ-, స్లపై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్‌సిఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరా బాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ- సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్‌సిఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.

## గ్రూప్-1 విజేతలకు ఊరట

**హైదరాబాద్ :** గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్ ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022 లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ సమయంలో పక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటుచేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు.

# అమరావతిపై వైకాపా కుట్రలు

చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్-2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు- మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ- నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణ తెలిపారు. ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో టెండర్ నిబంధనలు పెట్టామని మంత్రి నారాయణ వెల్లడించారు.విశాఖ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. జీవీఎంసీని నియోజకవర్గాల ప్రాతిపదికన 10 జోన్‌లుగా విభజించామని... త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. జోనల్ కమిషనర్‌లకు అధికారాలపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విశాఖలో రూ.665 కోట్లతో సీవరేజి ప్రాజెక్ట్‌కు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో తాగునీటి కోసం కొత్తగా ప్రాజెక్ట్ అమలు చేయనన్నామని తెలిపారు. విశాఖపట్నంలో డ్రెయిన్లు 4863 కి.మీ మేర అవసరం ఉండగా 3583 కిమీ మేర ఉన్నాయని.. మరో 193 కిమీ మేర డ్రెయిన్ల పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. విశాఖలో రోడ్లు వెడల్పు చేసిన చోట వివిధ కారణాలతో టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింహాచలం టీడీఆర్ బాండ్లపై దేవదాయ శాఖ అధికారులతో చర్చిస్తున్నామన్నారు. తణుకు టీడీఆర్ బాండ్ల వివాదం తర్వాత ఇతర కార్పొరేషన్‌లలో బాండ్ల జారీ ఆలస్యం అయిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# హిందూపూరంలో చేనేతలకు భరోసా

అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు. సిల్క్ శారీలో పట్టు ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు.

సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించ నున్నామని తెలిపారు. పట్టు ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్ల తో నేతన్నలకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని బాలకృష్ణ తెలిపారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్‌ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై శిక్షణ ఇస్తున్నట్టు వివరించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఇది ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డా రు.
హిందూపురంలో చేనేత కార్మికులకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వ స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మంజూరు అయ్యిందని తెలిపారు. ఈ క్లస్టర్ ద్వారా 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.

# రెండోరోజూ కొనసాగిని ఉప్పాడ ఆందోళన

**రహదారులను దిగ్బంధనం చేసని మత్స్యకారులు - కలెక్టర్, పోలీస్ అధికారులు వచ్చినా వినని జాలర్లు**

**కాకినాడ:**తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు.




వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున ఆయన హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చేవరకు ధర్నాను ఆపేది లేదని, మత్స్యకారుల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రస్థాయి చేస్తామని మత్స్యకారులు తెలిపారు. సముద్ర తీరంలో దివీస్, అరబిందో ఇతర పరిశ్రమల ద్వారా వస్తున్న కలుషిత జలాలను సముద్ర తీరంలో కి వదలడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని చేపట్టిన మత్స్యకారుల ధర్నా బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఉప్పాడ, మూలపేట, కోనపాపేట ప్రధాన రహదారిలో మత్స్యకారులు వేలాదిగా కుటుంబ సభ్యులతో పాల్గొని ధర్నాను నిర్వహిస్తున్నారు. జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పెద్దగాడి మొగ్గ గ్రామంలో రిలయన్స్ వారు రేషన్ కార్డు ఉన్న మత్స్యకారుడికి రూ.11,500 ప్రతినెల అందిస్తున్నారని ఆ తరహాలోనే ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుడుకు రూ.50 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందివ్వాలని తెలుపుతున్నారు. నేరుగా పవన్ కళ్యాణ్ హాజరై మత్స్యకారుల సమస్యను పరిష్కరించాలని కోరారు. మత్స్యకారులు సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సాగిలి షన్మోహన్ పోలీస్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. సమస్య డిప్యూటీ- పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లిందని మత్స్యకారుల పెద్దలను కమిటీగా నియమించి అధికారులతో కలిసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు, పవన్ కళ్యాణ్ కి అస్వస్థతకు గురి కావడంతో రాలేకపోతున్నట్లు- తెలిపారని సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు ఆలోచించి మత్స్యకారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించి ఆందోళన విరమించాలని తెలిపారు.

దీంతో మత్స్యకారులు తక్షణమే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ధర్నాను ఆపేది లేదని ఏకకంఠంతో మత్స్యకారులు తెలపడంతో జిల్లా అధికారులు తిరిగి వెళ్లిపోయారు. ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డులో రాకపోకలను మత్స్యకారులు నిలుపుదల చేశారు. కోనపాపేట నుండి ఉప్పాడ వరకు రాకపోకలు నిలుపుదల చేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లకుండా రాళ్లు, కర్రలతో అడ్డుపెట్టడంతో బీచ్ రోడ్డు గుండా వస్తున్న వాహనదారులు వెనుతిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంది.

## గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ-ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా-టైపోయిందని, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్‌లంల్ల÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటుంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటుంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై న్యాయ విచారణ

ఈ లేఖను సోమవారం అంటే.. సెప్టెంబర్ 22వ తేదీన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రాసింది. కానీ ఈ లేఖ బుధవారం బహిర్గతమైంది. అయితే ఈ ప్రమాదంపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వైఖరిపై ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ పెదవి విరిచింది. ఆ క్రమంలో ఏఏఐబీపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఏఏఐబీ దర్యాప్తు.. విమానయాన రంగంలోని పైలట్ల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపు అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు.. ఈ విచారణలో భాగంగా 171 విమాన ప్రమాదంలో మరణించిన పైలట్ సబర్వాల్ నివాసానికి ఏఏఐబీ అధికారులు ఆగస్ట్ 30వ తేదీన వెళ్లారు. ఆ క్రమంలో కెప్టెన్ సబర్వాల్ తండ్రితో ఏఏఐబీ అధికారులు వ్యవహరించిన తీరుపై ఎఫ్ఐపీ ఆక్షేపించింది. ఈ ఏడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని సెకన్లకే విమానం హాస్టల్ భవనంపై కుప్పకూలింది. దీంతో ఒక్కరు మినహాయించి.. విమాన ప్రయాణికులతో పాటు హాస్టల్‌లో భోజనం చేస్తున్న మెడికోలు సైతం మరణించారు. ఈ ప్రమాదంలో మొత్తం 260 మందికి పైగా మరణించారు. దీంతో ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు వివాదంలో చిక్కుకుంది. పైలట్ తప్పిదమే కారణమన్నట్లుగా ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరిపి.. అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఎఫ్ఐపీ పేర్కొంది.

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీం కోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీసు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై దృష్టి

చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను కమిటీ సిద్ధం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని పవన్ పేర్కొన్నారు. ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించామని పవన్ తెలిపారు. మరణించిన 18 మంది మత్స్యకారులకి సంబంధించి వారి కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బతిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని.. ఈ మేరకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించానని పేర్కొన్నారు. మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించినట్లు- తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందన్నారు. ఉప్పాడ మత్స్యకా రుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి.. వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని ఆయన తెలిపారు.

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

**ఉత్తమ్, రేవంత్ మాటలకు పోలికేది - చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా - ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు - కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు**

హైదరాబాద్ : కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు.కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ-ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు-.. డబ్బా కొడుతున్నడు ఉత్తమ్ అని అన్నారు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి. ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు- ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీ-ఎంసీ ల సామర్థంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్టు చేసుకుంటు-న్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్టు చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్‌వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్‌వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు. నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్‌వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు- బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు.కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది.

# గ్రూప్-1 విజేతలకు ఊరట

## ● పునఃమూల్యాంకన ఆదేశాలపై స్టే ● సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేసిన ధర్మాసనం ● అక్టోబర్ 16కు విచారణ వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** గ్రూప్-1 పరీక్షలను రద్దు చేయాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఈ అంశంలో టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 16కి వాయిదా వేసింది.గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్‌లాంటి ఘటనలు ఏమైనా చోటు-చేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారా లున్నాయా? అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు




వాష్‌రూమ్‌లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించా మన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టికెట్లు- జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది. ఈ తీర్పుతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# బీహార్ ఎన్నికలతో మోడీ పాలనకు ముగింపు

## - అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకుంటున్న ప్రజలు - నితీశ్ కుమార్‌ను భారంగా భావిస్తున్న బిజెపి - ఎన్‌డిఎలో తారాస్థాయికి అంతర్గత కలహాలు - కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే

**పాట్నా, సెప్టెంబర్24:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బిహార్ ప్రజలు బీజేపీ రెలిజియస్ పోలరైజేషన్‌పై ఏమాత్రం ఆసక్తిగా లేరని, అభివృద్ధి, సంక్షేమంతో కూడిన రాజకీయాలను కోరుకుంటున్నారని చెప్పారు. బిహార్‌లోని ఎన్డీయేలో అంతర్గత కలహాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నా యని, ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌ను ఒక భారంగా బీజేపీ భావిస్తోందని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఓట్ చోరీ అంశంపై బీజేపీని మరింత ఇరకాటంలో పెట్టే విషయమై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం బిహార్ రాజధాని పాట్నాలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సదాకత్ ఆశ్రమంలో బుధవారంనాడు నిర్వహించారు. ఖర్గే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేత రాహుల్ గాంధీ, కోశాధికారి అజయ్ మాకెన్, ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్, బిహార్ కాంగ్రెస్ చీఫ్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శాశ్వత, ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్‌పీ నేతలు హాజరయ్యారు.



జాతీయంగా, అంతర్జాతీయంగా దేశం పెక్కు సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. మోదీ, ఆయన ప్రభుత్వ దౌత్య వైఫల్యాల కారణంగానే అంతర్జాతీయంగా మనం సమస్యలను ఎదుర్కొంటున్నామని విమర్శించారు. మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు ట్రంపే ఇప్పుడు ఇండియాను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఓటు చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఖర్గే అన్నారు. వివిధ రాష్ట్రాల్లో అవకతవకలను రాహుల్ లేవనెత్తుతుంటే వాటిని పరిష్కరించకుండా అఫిడవిట్లు సమర్పించాలని ఈసీ ఒత్తిడి తెస్తోందన్నారు. బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఓటర్లను తొలగించేందుకు ప్రస్తుతం కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. ఓట్ చోరీ అంటే రేషన్, పెన్షన్, మెడిసన్, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, పేదల హక్కులను దొంగిలించడమేనని అన్నారు. ప్రజలు బహిరంగంగానే మోడీ తీరును ఎండగడుతున్నారని మండిపడ్డారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

## ఇడి విచారణకు హాజరైన సోనూసూద్



న్యూఢిల్లీ,సెప్టెంబర్24(ఆర్ఎన్ఎ): బాలీవుడ్ నటుడు సోనూ సూద్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో విచారణకు రావాలని ఈడీ గతంలో సోనూ సూద్‌కి సమన్లు జారీ చేసింది. అయితే కొన్నిరోజులుగా పంజాబ్‌లోనే ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన సోనూ తాజాగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వాటితో సోనూ సూద్‌కి ఉన్న సంబంధాలు ప్రచారానికి తీసుకున్న డబ్బుల గురించి అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నట్లు- సమాచారం. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ఈడీ విచారించింది. ఇటీ-వల సురేశ్ రైనా, యువరాజ్ సింగ్, నటి మంచు లక్ష్మి, నటు-డు విజయ్ దేవరకొండ, రానా కూడా విచారణకు హాజరయ్యారు. చట్టవిరుద్ధమైన బెట్టింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించడం, నల్లధనం లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగానే పలువురు సెలబ్రిటీలను ఈడీ ప్రశ్నిస్తోంది.

# బిఆర్ఎస్‌లో చేరిన శంషాబాద్ బిజెపి నేత

**హైదరాబాద్, సెప్టెంబర్24** శంషాబాద్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపాలిటీలో బీజేపీ సీనియర్ నాయకుడిగా ఉన్న కొలను ప్రదీప్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి ఉన్న మంచి పేరు, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఈ సందర్భంగా కేటీ-ఆర్ అన్నారు. కొలను ప్రదీప్ రెడ్డితో పాటు- ఆయన అనుచరులు, అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

# గ్రూప్-1 మెయిన్స్‌పై హైకోర్టు తీర్పు

## బిజెపి, బిఆర్ఎస్ విమర్శకులకు చెంపపెట్టు

## కాంగ్రెస్ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్24:** గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలపై తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం ఇచ్చిన తీర్పు విమర్శకులకు కనువిప్పుకావాలని కాంగ్రెస్ తెలిపింది. ఈ అంశంపై అధికార కాంగ్రెస్ పార్టీ స్పందించింది. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని బద్నాం చేద్దామనుకున్న వాళ్లకి.. ఈ కోర్టు తీర్పు చెంపపెట్టు అని అభివర్ణించారు. గ్రూప్ -1 ర్యాంకర్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాదు.. ఈ పరీక్షల రద్దు చేయడం ద్వారా ర్యాంకర్ల తల్లిదండ్రులను తీవ్ర ఆవేదనకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత.. బీఆర్ఎస్ పార్టీ ఒక్క గ్రూప్ -1 పోస్టు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఉద్యోగాలు రాకుండా అడ్డుకొని.. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటు-న్నారంటూ బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. అలాంటి వేళ.. కోర్టు తీర్పుతో న్యాయస్థానాలపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని సామా రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గ్రూప్ 1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని.. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలను రద్దు చేయాలంటూ కొందరు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. ఈ పరీక్షల జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయించాలని.. లేకుంటే ఆ పరీక్షలను రద్దు చేసి తాజాగా నిర్వహించాలంటూ కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయించింది. అందులో భాగం దీనిపై తెలంగాణ హైకోర్టును టీ-జీపీఎస్సీ ఆశ్రయించింది. ఇక మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల్లో పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఎవరో ఒకరు తప్పు చేయడం వల్ల.. మొత్తం అందరిని శిక్షించడం సబబు కాదంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మంగళవారం అంటే.. సెప్టెంబర్ 23వ తేదీ.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆ క్రమంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు ధర్మాసనం నిశితంగా పరిశీలించింది. అందులో భాగంగా ఈ కేసు తీర్పులో వినియోగించిన పదాలు.. చేసిన వ్యాఖ్యల పట్ల ధర్మాసనం పలు సందేహాలు వ్యక్తం చేసింది.

# రాజేంద్రనగర్‌లో వ్యక్తి దారుణహత్య

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వ్యవసాయ వర్సిటీ సమీపంలో బెంగుళూరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గుర్తు తెలియని మృతదేహం రక్తం మడుగులో పడి ఉంది. అతి కిరాతకంగా కత్తితో గొంతుకోసి హత్య చేసినట్లు- ఆనవాళ్లు ఉన్నాయి. ఎక్కడో హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడ పడేసినట్లుగా పోలీసుల అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాల సేకరిస్తున్నారు. వరుస హత్యలతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. గత వారం మహిళను అత్యాచారం చేసి హత్య చేసిన విషయం తెలిసిందే. మంగళవారం మైలార్ దేవుపల్లిలో ఓ వ్యక్తిని హత్య చేసేందుకు సుపారీ తీసుకున్న విషయం విదితమే.

# ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

## మిగతావేవీ అత్యవసరంగా పరిగణించం: సుప్రీం కోర్టు స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

# ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ జగన్ పిటిషన్

## స్పీకర్ తదితరులకు హైకోర్టు నోటీసులు

## విచారణ అక్టోబర్ 4కు వాయిదా

**అమరావతి, సెప్టెంబర్ 24:** తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్ట్‌లో విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ప్రతివాదులుగా ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. గతంలో జగన్ వేసిన పిటీ-షన్‌ను కూడా ఈ పిటిషన్‌కు కలపాలని ఆదేశించింది. గతంలో జగన్ రాసిన లేఖపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్ ఇచ్చారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాను తామెలా ఇస్తామని ప్రశ్నించారు. రాజ్యాంగం, అసెంబ్లీ నిబంధనలు అంగీకరించవని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ రూలింగ్‌పై హైకోర్ట్‌ను జగన్ ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు విచారణను అక్టోబర్ 4కు వాయిదా వేసింది.

# బిజెపి క్రమంగా బలపడుతోంది

## అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం

## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు




**హైదరాబాద్, సెప్టెంబర్ 24** తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

# సంపాదకీయం

## పన్నుల తగ్గింపు.. సంస్కరణ అవుతుందా?

జిఎస్టీ తగ్గింపును సంస్కరణలుగా చెప్పుకుంటూ....ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ఇది ఎలా సంస్కరణ అవుతుందో ప్రధాని మోడీ, ఆయనను కీర్తిస్తున్న వారు చెప్పాలి. ప్రజలు కట్టే పన్నులతో అభివృద్ధి చేశామని చెబుతున్న వారు ఎంతగా వంచిస్తున్నారో అర్థం చేసుకోవాలి. ఎంపిలు, ఎమ్మెల్యేల జీతాలు తగ్గిస్తే సంస్కరణ అనుకోవాలి. వారికి పెన్షన్లు తొలగిస్తే అది కూడా ఓ సంస్కరణగా భావించవచ్చు. గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే సంస్కరణ అనుకోవాలి. ఆరోవేలుగా ఉన్న శాసనస మండలులను రద్దు చేస్తే అదీ ఓ సంస్కరణ అనుకోవాలి. అలాగే ఎంపిటిసి, జడ్పీటిసిలను రద్దు చేసినా ఓ సంస్కరణగానే గుర్తించాలి. ఇకపోతే ఉచిత పథకాలను రద్దుచేస్తే సంస్కరణలు అనుకోవచ్చు. కానీ ఇవేవీ చేయకుండా 8ఏళ్ల క్రితం జిఎస్టీని తీసుకుని వస్తూ..ఒకే దేశం ఒకే పన్ను అంటూ గొప్పలు చెప్పుకుని ప్రజలను పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేశారు. కానీ ఏనాడు తగ్గించమని అడిగినా ససేమిరా అన్నారు. హెల్త్ స్కీమ్‌లు, ఇన్సూరెన్స్‌ల పైన వేసిన జిఎస్టీని తగ్గించమని పార్లమెంట్ వేదికగా కోరితే నిర్ద్వందంగా తిరస్కరించిన ఘనత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ది. కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పలేదు. స్వయంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నో చెప్పారు. అలాంటి వారు ఇవాళ ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో జిఎస్టీ స్లాబులను తగ్గించారు. ఇదికేవలం పెంచిన దాంటలో తగ్గింపు మాత్రమే. ఇది సంస్కరణ ఎలా అవుతుందో చెప్పాలి. మోడీని సమర్థిస్తూ..నిత్యం కీర్తిస్తున్న చంద్రబాబు సైతం గొప్ప ఆర్థిక సంస్కరణగా చెప్పుకోవడం, అసెంబ్లీలో తీర్మానం చేయడం విడ్డూరం కాక మరోటి కాదు. ఉమ్మడి ఎపిలో బియ్యం ధరలను పెంచిన చంద్రబాబు ఇప్పుడు ఎందుకు పెంచడం లేదో చెప్పాలి. ఏళ్ల తరబడి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అనంతరం వస్తు సేవల పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా తీసుకువచ్చిన మార్పుల తీరు చూస్తుంటే ఎంతగా రాజకీయ చతురత చూపాలనుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ చర్యతో భారీ మొత్తంలో పన్నులు తగ్గాయని, సామాన్యులు పండగ చేసుకోవచ్చని పాలకులు చెబుతున్న ప్పటికీ వాటి ఫలితాలు సామాన్యులకు అందడంపై సందేహాలు నెలకొన్నాయి. అయినా ఇంతకాలం ఎందుకు పండగ చేసుకోనీయలేదన్న ప్రశ్నలకుకూడా సమాధానం రావాలి. ఈ నెల 22వ తేదీ నుండి నూతన జిఎస్‌టి విధానం అమలులోకి రాగా, ఒక రోజు ముందు దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దసరా, దీపావళి పండగ సీజన్‌ను 'జిఎస్‌టి సేవింగ్స్ ఫెస్టివల్'గా అభివర్ణించడం మసిపూసి మారేడు కాయ చేయడం అంటారు. ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీని అభినందిస్తూ అసెంబ్లీ ఉభయ సభల్లోనూ తీర్మానాలు చేసింది. శాసనసభలో జిఎస్‌టి 2.0 వల్ల కలిగే ప్రయోజనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. అయితే, ప్రధాని నరేంద్రమోడీగానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ ఇన్ని సంవత్సరాల పాటు ప్రజలపై మోపిన భారాన్ని గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. అలాగే ఒక కుటుంబానికి కలిగే ప్రయోజనం ఎంతో కూడా వారు చెప్పలేదు. నిజానికి, ఏ వస్తువుపై ఎంత ధర తగ్గుతుందన్న నిర్దిష్టమైన వివరాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెల్లడించడంలేదు. ఇప్పటికీ షాపుల వారు మాత్రం పాత ధరలనే అమ్ముతున్నారు. జిఎస్టీ మార్పులపై ప్రకటన చేయడం లేదు. టీవీ షోరూమ్‌లు, కార్ల షోరూమ్‌లలో మాత్రం కొంత హడావిడి కనిపిస్తోంది. ఏకీకృత పన్ను విధానం పేరుతో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం జిఎస్‌టిని 2017లో దేశంపై నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం రుద్దింది. దశాబ్దాలుగా అనుసరించిన ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా సామాన్యుడి కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది. జిఎస్‌టిలో ఉన్న సంక్లిష్టత, అపరిమిత శ్లాబుల కారణంగా నిత్యావసర ధరలు భారీగా పెరిగి దేశ వ్యాప్తంగా గగ్గోలు చెరేగింది. ప్రతిపక్షాలు దీనిని గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌గా అభివర్ణించాయి. మరోవైపు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా తగ్గాయి. అదే సమయంలో ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమూ పడింది. దీంతో ప్రజల ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ కార్పొరేట్ల కోసమైనా దేశీయ మార్కెట్‌ను పెంచడం కోసం జిఎస్‌టిని తగ్గించక తప్పనిస్థితి ఏర్పడింది. వారికి లాభం చేకూర్చా లంటే జిఎస్టీ తగ్గించాలన్న పరిస్థితి ఎదురయ్యింది. దీనికితోడు చుట్టుపక్కల దేశాల్లో ప్రజల్లో అసహనం పెల్లుబికింది. ఇవన్నీ గమనించిన ఏలినవారు జిఎస్టీ తగ్గించడం తప్పదని గుర్తించారు. కార్పోరేట్లు కూడా ధరల తగ్గింపు గురించి ఇచ్చిన సూచనలు పాటించారని అర్థం అవుతోంది. అదే సమయంలో ధరలను నేరుగా తగ్గించే అవకాశాలను మాత్రం పరిశీలించడం లేదు. స్టీలు, సిమెంట్, ఔషధాల ధరలను తగ్గించడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 55 లక్షల కోట్ల రూపాయలను గత ఏడు సంవత్సరాల్లో జిఎస్‌టి ద్వారా ప్రజల మూలుగలు పిండి మోడీ సర్కారు వసూలు చేసింది. దేశంలో కోట్లాది మందికి ఉపాధి కల్పించే చేనేత రంగానికి అవసరమయ్యే ముడి సరుకులను అదే శ్లాబులో ఉంచారు. కొన్ని రకాల ఔషధాలను జీరో శ్లాబులో ఉంచినట్లు- చెబుతున్నప్పటికి, వాటి తయారీకవసరమైన ముడి పదార్థాలపై పన్ను విధించారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన 24 గంటల తరువాత కూడా పాలతో పాటు- నిత్యావసర వస్తువుల ధరలు తగ్గలేదు. పాత స్టాక్‌కు తగ్గింపు వర్తించదని అంటున్నారు. పలు సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను కొద్ది రోజుల కిందటే పెంచాయి. వీటిపై జిఎస్‌టిని తగ్గించినా,పెద్దగా ఫలితం కనిపించడంలేదు. సామాన్యుడికి ప్రయోజనం కలిగించాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం ఉన్నా జిఎస్‌టి రేట్ల తగ్గింపు వివరాలను నిర్దిష్టంగా సరుకుల వారీగా ప్రకటించాలి. అలాగే కరోనా తరవాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన ఔషధాల ధరలను తగ్గించాలి. రాజకీయనాయకులు జీతభత్యాలను వెంటనే తగ్గించాలి. రాజకీయ నాయకులకు పెన్షన్లు ఎత్తేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. అప్పుడే దేశీయ ఉత్పత్తులకు, ఎంఎస్‌ఎంఇలకు ఊతం లభిస్తుంది. ఈవిషయాలపై స్పష్టత ఇస్తే..అందుకు అడుగులు వేస్తే వాటిని మాత్రమే సంస్కరణలు అనవచ్చు.

# కృష్ణా జలాలపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- ఉత్తమ్, రేవంత్ మాటలకు పోలికేది
- చెరో మాట మాట్లాడుతూ పోతే ఎలా
- ఆల్మట్టి ఎత్తుపై ఎందుకు స్పందించరు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** కృష్ణా జలాల వాటపై సీఎం రేవంత్ రెడ్డి ఒక మాట, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో మాట మాట్లాడుతున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో పూట పూటకో మాట, ఘడియ ఘడియకో లెక్క ఉందన్నారు. 299 టీఎంసీ కృష్ణా జలాల్లో వాటా ఒప్పుకొని తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనే. చారిత్రక తప్పిదం చేసింది మీరు, తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు మీరు. సమ్మక్క సాగర్ పూర్తి చేసింది బీఆర్ఎస్, డబ్బా ప్రచారం చేసుకుంటున్నది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. హంతకుడే సంతాప సభ పెట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. ఒకవైపు చంద్రబాబుకు భయపడి బనకచర్లపై మౌనం వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఆలమట్టి ఎత్తుపై మౌనం వహిస్తున్నారని నిలదీశారు. రేవంత్ రెడ్డికి సొంత రాష్ట్ర ప్రయోజనాల కంటే, పక్క రాష్ట్ర ప్రయోజనలే ఎక్కువా అన్నారు.కృష్ణా జలాల్లో వాటా విషయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మల్లా పాత పాటే పాడిండు. ఉత్తర కుమార ప్రగల్భాలే పలికిండు. బేసిన్ల గురించి బేసిక్స్ తెల్వదు, నీళ్ల వాటా గురించి నీళ్లు నములుతారు. కనీస అవగాహన లేని, తెలంగాణ సోయి లేని ఇట్లాంటి దద్దమ్మలు మనకు ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి కావడం మన దౌర్భాగ్యం. ఉత్తం కుమార్ రెడ్డి నిన్న ఏం మాట్లాడిండు.. కృష్ణా జలాల్లో 763 టీ-ఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేసినం అని గొప్పగ చెప్పిండు. రైట్ షేర్ కోసం నేనే స్వయంగా ట్రిబ్యునల్ ముందు అటెండ్ అయినట్లు చెప్పుకున్నడు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చెప్పింది కరెక్టా? లేదా నీళ్ల మంత్రి చెప్పింది కరెక్టా? అసలు ఎవరిది కరెక్టు? కనీస అవగాహన లేకుండా ఎట్ల మాట్లాడుతున్నరు. కనీసం ప్రిపరేషన్ లేకుండా ఇలా ఎన్నాళ్లు ఉంటారని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ కృష్ణా జలాల్లో రైట్ ఫుల్ షేర్ సాధించేందుకు సెక్షన్ 3 కోసం పోరాటం చేసారు. ఉమా భారతి, గడ్కరీ, షకావత్, ప్రధానిలను కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించారు. 763 టీఎంసీలు అనేది కేసీఆర్ పట్టుబట్టిన విషయం. ఇప్పుడు తామేదో కొత్తగా 763 టీఎంసీలు డిమాండ్ చేసినట్లు-.. డబ్బా కొడుతున్నడు ఉత్తమ్ అని అన్నారు. రాష్ట్రం మీద ప్రేమ లేదు. నీటి ప్రయోజనాల మీద పట్టు- లేదు. ద్రోహం చేసినోల్లే సుద్దులు చెబుతున్నారు. 299:512 ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారు. 299:512 హక్కుల విషయంలో మేం సంతకం పెట్టినం అని నిరూపిస్తే నేను పదవికి రాజీనామా చేస్తా, లేదంటే నువ్వు చేస్తవా ఉత్తం? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీ. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అడ్ హక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞానులు రేవంత్ రెడ్డి, ఉత్తంలు. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో స్పష్టంగా ఉంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ కూడా సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు మీ అడ్వైజర్. కానీ ఉత్తం ఏమంటడు, బిఆర్ఎస్ పెట్టింది అంటడు. జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే.. ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరామని హరీశ్‌రావు గుర్తు చేశారు. కొండను తవ్వి ఎలుకను పట్టిండు ఉత్తం కుమార్ రెడ్డి.



ఛత్తీగఢ్‌తో కేవలం యాభై ఎకరాల ముంపునకు సంబంధించి అంగీకారం కుదిరితే ఏవో గొప్పలు సాధించినట్టు- ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు ఏడు టీ-ఎంసీ ల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిండు. 83 మీటర్లకు డీపీఆర్ పంపినం. అన్ని డైరెక్టరేట్ల నుంచి అన్ని రకాల అనుమతులు సాధించినం. బ్యారేజీ కట్టినం. నీటిని కూడా లిఫ్ట్ చేసుకుంటు-న్నం. కాంగ్రెస్ వచ్చాక ఓ అండ్ ఎం డబ్బులు ఇవ్వక దేవాదులకు నీళ్లు లిఫ్ట్ చేయకపోతే, బిఆర్ఎస్ నిలదీసింది కూడా. సమ్మక్క బ్యారేజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఒక్క ఎన్వోసీ మినహా అన్ని అనుమతులు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయి. ప్రాజెక్టులకు అనుమతులు ఆపడంలో ఆరితేరిన కాంగ్రెస్ పార్టీ సమ్మక్క సాగర్ విషయంలోనూ అదే చేసింది. 2023 ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎన్వోసీ రాకుండా చేసారు అని హరీశ్‌రావు తెలిపారు. నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదు ఇప్పుడు అక్కడున్న బిజేపీ ప్రభుత్వంతో దోస్తీ కట్టి, 50 ఎకరాలకు ఎన్వోసీ తెచ్చి, మొత్తం ప్రాజెక్టునే కట్టినట్లు- బిల్డప్ ఇస్తున్నరు. 50 ఎకరాలపై ఒప్పందం చేసుకుంటేనే కాంగ్రెస్ ఇంత ప్రచారం చేసుకుంటే ఎన్నో ప్రాజెక్టులు ఎంతో కష్టపడి సాధించిన కేసీఆర్ ఎంత ప్రచారం చేసుకోవాలి. ఆల్మట్టి హైట్ పెంపుపై ఎందుకు మౌనం.. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి, బిహార్‌కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నడు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నారు.కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ పన్నుతున్న కుట్ర ఇది. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు.

# రెండోరోజూ కొనసాగిని ఉప్పాడ ఆందోళన

### రహదారులను దిగ్బంధనం చేసని మత్స్యకారులు

### కలెక్టర్, పోలీస్ అధికారులు వచ్చినా వినని జాలర్లు

**కాకినాడ,సెప్టెంబర్ 24:** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండోరోజు కూడా కొనసాగాయి. ఉదయం 6 గంటల నుంచి కూడలి సమీప ప్రాంత రహదారులన్నీ మూసివేసి మత్స్యకారులు ధర్నా చేపట్టారు. కోనపాపపేట, మూలపేట, అమీనాబాద్ మత్స్యకార గ్రామాల్లో రహదారులు మూసివేశారు. దుకాణాలు తెరవద్దని యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మత్స్యకారుల వద్దకు జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ వెళ్లి చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరఫున ఆయన హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వచ్చేవరకు ధర్నాను ఆపేది లేదని, మత్స్యకారుల సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రస్థాయి చేస్తామని మత్స్యకారులు తెలిపారు. సముద్ర తీరంలో దివీస్, అరబిందో ఇతర పరిశ్రమల ద్వారా వస్తున్న కలుషిత జలాలను సముద్ర తీరంలో కి వదలడంతో మత్స్య సంపద అంతరించిపోతుందని చేపట్టిన మత్స్యకారుల ధర్నా బుధవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఉప్పాడ, మూలపేట, కోనపాపేట ప్రధాన రహదారిలో మత్స్యకారులు వేలాదిగా కుటుంబ సభ్యులతో పాల్గొని ధర్నాను నిర్వహిస్తున్నారు. జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పెద్దగాడి మొగ్గ గ్రామంలో రిలయన్స్ వారు రేషన్ కార్డు ఉన్న మత్స్యకారుడికి రూ.11,500 ప్రతినెల అందిస్తున్నారని ఆ తరహాలోనే ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుడుకు రూ.50 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందివ్వాలని తెలుపుతున్నారు. నేరుగా పవన్ కళ్యాణ్ హాజరై మత్స్యకారుల సమస్యను పరిష్కరించాలని కోరారు. మత్స్యకారులు సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సాగిలి షన్మోహన్ పోలీస్ ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. సమస్య డిప్యూటీ- పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లిందని మత్స్యకారుల పెద్దలను కమిటీగా నియమించి అధికారులతో కలిసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు, పవన్ కళ్యాణ్ కి అస్వస్థతకు గురి కావడంతో రాలేకపోతున్నట్లు- తెలిపారని సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు ఆలోచించి మత్స్యకారులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించి ఆందోళన విరమించాలని తెలిపారు. దీంతో మత్స్యకారులు తక్షణమే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో ధర్నాను ఆపేది లేదని ఏకకంఠంతో మత్స్యకారులు తెలపడంతో జిల్లా అధికారులు తిరిగి వెళ్లిపోయారు. ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డులో రాకపోకలను మత్స్యకారులు నిలుపుదల చేశారు. కోనపాపేట నుండి ఉప్పాడ వరకు రాకపోకలు నిలుపుదల చేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లకుండా రాళ్లు, కర్రలతో అడ్డుపెట్టడంతో బీచ్ రోడ్డు గుండా వస్తున్న వాహనదారులు వెనుతిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంది.

# అన్నపూర్ణ అవతారంలో కనకదుర్గమ్మ

### ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవి అలంకారం

### వేకువజాము నుంచే ఇంద్రకీలాద్రికి పోటెత్తన భక్తజనం

**విజయవాడ, సెప్టెంబర్ 24**: విజయవాడ ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రోత్సవాలు మూడో రోజు అట్టహాసంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. మంగళవారం గాయత్రీ దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మ బుధవారం అన్నపూర్ణగా అభయం ఇచ్చారు. దేశవ్యాప్తంగా శరన్నవరాత్రులు ప్రారంభమైనాయి. దుర్గమ్మ తొలి రోజు శ్రీబాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో.. రెండో రోజు వేదమాత శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక ముచ్చటగా మూడోరోజు.. అంటే బుధవారం అమ్మలగన్నయమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. దుర్గమ్మ శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవిని భక్తులు కొలుస్తారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని. ఉదకం నారాయణ స్వరూపమని పెద్దలు చెబుతారు. ఈ రూపంలో అమ్మవారిని పూజిస్తే బుద్ధి వికాసం, సమయస్ఫూర్తి, కుశలత, వాక్‌శుద్ధి సిద్ధిస్తాయని శాస్త్ర పండితులు ఉవాచ. అన్నపూర్ణదేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని చెబుతారు. అన్నపూర్ణాదేవి రూపం విశిష్టమైనది.. ఎందుకంటే.. ఎడమ చేతిలో బంగారు పాత్రతోపాటు- తన భర్త ఈశ్వరునికి భిక్ష అందించే రూపంలో అన్నపూర్ణను దర్శించుకుంటే ఆకలి బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ రూపంలో అమ్మవారిని ధ్యానిస్తే.. ధనధాన్యవృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతాయి. అమ్మవారి చేతిలోని అక్షయ పాత్ర సకల శుభాలను కలిగిస్తుంది. లోకంలో జీవుల ఆకలి తీర్చడంకన్నా మించినది ఏదీ లేదని ఈ అలంకారం వెనుక ఉన్న అర్థం పరమార్థం.. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. అన్నపూర్ణాదేవి స్తోత్రాలతోపాటు- ఆదిశంకరాచార్యులు రచించిన సౌందర్యలహరిని పారాయణం చేస్తే శుభ ఫలితాలు సంప్రాప్తిస్తాయని పెద్దలు చెబుతారు. అన్నపూర్ణ దేవిని తెలుపు, పసుపు పూలతో పూజించాలి. తెల్లవారుజామున 4 గంటలకే అమ్మ వారని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. మంగళవారం ఒక్క రోజు అమ్మవారిని లక్ష మంది భక్తులు దర్శించుకున్నారని దేవాలయ ఉన్నతాధికారులు వెల్లడించారు. అలాగే ప్రసాదం, దర్శన టికెట్ల ద్వారా దేవస్థానానికి భారీగా ఆదాయం వచ్చిందని తెలిపారు. దసరా నవరాత్రులు నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా... దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు విజయవాడకు తరలి వస్తున్నారు. అమ్మవారి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు- చేసింది. అదీకాక.. విజయవాడలో కృష్ణా నదికి వరద పోటెత్తింది. దీంతో నదీ ఘాట్ల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం విద్యుత్, నీటి పారుదల, దేవాదాయ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కమిషనర్ సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి దర్శనాల కోసం రద్దీ కొనసాగింది. పోలీసులు ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ఇక ప్రసాద విక్రయాలు, టిక్కెట్ల అమ్మకాలతో రెండో రోజు సాయంత్రం 5 గంటలకే ఆలయానికి రూ.25.48 లక్షల ఆదాయం సమకూరినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు. రూ.300 టిక్కెట్లపై రూ.8.99 లక్షలు, రూ.100 టిక్కెట్లపై రూ.3.16 లక్షలు, లడ్డూ ప్రసాద విక్రయాలపై రూ.11.53 లక్షల ఆదాయం వచ్చినట్లు-గా ఈవో వీకే శీనానాయక్ వెల్లడించారు. ఇంకోవైపు నగరంలో విజయవాడ ఉత్సవ్ అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ ఉత్సవ్‌కు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో భారీగా పోలీసులు మోహరించారు.



# కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ

## - ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** దంతాలపల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో 25 లక్షల విలువ గల కళ్యాణలక్ష్మి షాదిముబారక్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో %జవీ=ఖీ% పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ..ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ఆర్థిక సాయం అవసరమున్న వ్యక్తులకు ప్రత్యక్షంగా సహాయం అందించబడిందని ,ప్రభుత్వ పథకాలు ప్రజల జీవితాలను మెరుగుపరచే విధంగా రూపకల్పన చేయబడ్డాయన్నారు. ఈ విధమైన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులను తీసుకొస్తాయని. ప్రతి వ్యక్తి కి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు.

# సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శికి సన్మానం



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 24:** సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీకి నూతన కార్యదర్శిగా నియమితులైన అడిషనల్ జనరల్ మేనేజర్ ఎస్. వెంకటాచారి ని, రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య బుధవారం ఆత్మీయ సన్మానంతో శుభాకాంక్షలు తెలిపారు. కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా ఏరియా సందర్శనకు వచ్చిన ఆయనను, ఏరియా జీఎం స్వాగతించి, ఆత్మీయంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం వెంకటయ్య మాట్లాడుతూ.. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటాచారి ఆధ్వర్యంలో సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ మరింత మెరుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఏరియా లోని సెక్టర్.3 ఉన్నత పాఠశాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏరియా అధికారులు సుజన్ మెహరా, మోహన్ రెడ్డి, మురళీ క్రిష్ణ, సునీత, అశ్విని, బ్యాందోపాధ్యాయ్, వేణు గోపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మొహమ్మద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ వాసికి "ఉత్తమ సేవా పురస్కారం అవార్డు"



**యైటింక్లయిన్ కాలని (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 24:** కాలనీ వాసి, బ్లూ క్రాస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి గుండేటి రాజేష్ "ఉత్తమ సేవా పురస్కారం అవార్డ్" ను అందుకున్నారు. ఇటీవలే హైదరాబాద్ నగరంలోని ఫిల్మ్ నగర్‌లో జరిగిన నగర బ్లూ క్రాస్ 33 వ వార్షికోత్సవంలో, బ్లూ క్రాస్ చైర్మన్ అక్కినేని అమల నాగార్జున చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. గత 28 సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాలు, మూగ జీవాలకు సేవ చేస్తున్నందున ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఇక రాజేష్ కు ను ఉత్తమ సేవా అవార్డ్ పురస్కారం మెడల్ తో పాటు, అభినందన పత్రాన్ని కూడా అక్కినేని అమల నాగార్జున అందచేశారు. ఈ సందర్భంగా అక్కినేని నాగార్జున, ఆయన సతీమణి అమల మాట్లాడుతూ.. రాజేశ్‌నుప్రతీఒక్కరూస్ఫూర్తిగాతీసుకోవాలనీ కొనియాడారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## - దుర్గామాతను దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి మనోహర్ రెడ్డి దుర్గామాతను కోరుకున్నారు. బుధవారం ఓదెల మండలంలోని పిట్టలఎల్లయ్యపల్లి గ్రామంలోని దుర్గామాతను దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తల్లి యొక్క ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలు పై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, మహేందర్, డాక్టర్ సతీష్, అరుణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికలతో కాంగ్రెస్ కుదేలు....

◆ పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్... ◆ బీఆర్ఎస్‌లోకి భారీగా చేరుతున్న ఉప్పరగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ వివిధ కులసంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు.. ◆ స్థానిక సంస్థల ఎన్నికల ముందు జోష్‌లో బీఆర్ఎస్, డీలా పడుతున్న కాంగ్రెస్.. ◆ గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):-** మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంతల వెంకట్ రెడ్డి,పెంతల సంజీవ రెడ్డి, నానాబాల మల్లయ్య, నానాబాల సోమయ్య, యండి చంద్ పాషా, ధర్మరపు సాంబరాజు, ఓరుగటి సోమయ్య, పాశం మైసయ్య, గద్దల యాకయ్య, గద్దల కొమరయ్య, గద్దల వెంకటయ్య, గద్దల అంజయ్య,దుంపల రాము,దుంపల కొమురయ్య, ఓరుగంటి వీరయ్య, పెద్ది యాకయ్య, ఏనుగటి ముత్తయ్య, యాకయ్య తదితరులు బీఆర్ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులి మాట్లాడుతూ... కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మన వారన్నారు.ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుంది.లి ఈ సమయంలో అధికార పార్టీ నుండి మన పార్టీ చేరుతున్నారంటేనె అర్థం చేసుకోవాలి ఈ ప్రభుత్వ పనితనం ఎంత ఉందో. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. గడపగడపకు మన కార్యకర్త తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు! తెలంగాణ లో ఒక పెద్ద బ్లాక్మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు,రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపేఉన్నాయన్నారు. పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి, ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు.సర్వేలన్నీ మన వైపే ఉన్నాయని స్థానిక సంస్థల ఎన్నికల్లో 90% బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ...

## - 40,50,500 లక్షల రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం 105 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన మొత్తం ?40,50,500 విలువైన చెక్కులను పంపిణీ చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ .ఈ సందర్భంగా ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ... సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపశమనం కలిగిస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో వైద్య ఖర్చులు భారంగా మారిన వేళ, ఈ సహాయం ఎంతో అవసరమవుతోంది. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యాన్ని కోల్పోకూడదన్నదే నా లక్ష్యం అని పేర్కొన్నారు. వారు ప్రభుత్వం పట్ల,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ బాధితుల సమస్యలపై వెంటనే స్పందించే విధంగా సీఎంఆర్ఎఫ్ పథకం ప్రజలకు ఆశాకిరణంగా మారిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి - సంక్షేమ పథకాలను రెండు కళ్లుగా ముందుకు నడిపిస్తోందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై వడ్డీలు కడుతనే, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ నిజమైన పేదల ప్రభుత్వం అని, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తోందని అన్నారు.ఆదివాసులు, లంబాడీలు అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఉంటున్నాం,గిట్టని వాళ్లు కేసులు వేయించారు, ఆదివాసులు, లంబాడీల సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని తెలిపారు...

# సింగరేణి గనులపై శ్రీ దుర్గాదేవీ చండీ హోమం






**యైటింక్లయిన్ కాలని. (క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 24:** సింగరేణి రామగుండం ఓసీపీ.1 ప్రాజెక్టు లోని మైసమ్మ తల్లి ఆలయంలో, బుధవారం శ్రీ దుర్గా దేవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, సహపంక్తి భోజనాల కార్యక్రమం జరిగింది. దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా, ఉదయం స్తానిక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మంత్రోచ్ఛరణలతో అమ్మవారికి శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించి, చండీ హోమము నిర్వహించారు. కాగా చండీ హోమములో రామగుండం మూడవ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర్ రావు దంపతులు, ప్రాజెక్టు అధికారి జె. రాజశేఖర్ దంపతులు, మేనేజర్ ఆర్. పాపయ్య దంపతులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సహపంక్తి భోజనాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం సుధాకర్ రావు మాట్లాడుతూ.. అమ్మవారి కృప వల్ల ఏరియాకు నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడం జరుగుతుందని, ప్రాజెక్టు జీవిత కాలం పొడిగింపు కొరకు పర్యావరణ అనుమతులు రావాల్సి ఉందని త్వరలోనే అనుమతులు వస్తాయని, ఏరియా పరిధిలోని ఉద్యోగులకు అమ్మవారి కృపా కటాక్షం ఉండాలని కోరుకున్నారు. ఇక ఈ అమ్మవారి శరన్నవరాత్రుల ఉత్సవంలో ఐఎన్టీయూసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎఐటియూసి నాయకులు వైవి. రావు, డి.టి. రావు, సిఐటియూ నాయకులు తుమ్మల రాజారెడ్డి, జి. గోపాల్ రెడ్డి, ఇతర నాయకులు, అధిక సంఖ్యలో భక్త జనులు పాల్గొన్నారు.

# సింగరేణికి కాంట్రాక్టు కార్మికనాయకుల వినతి

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్). సెప్టెంబర్ 24:** సింగరేణి సాధించిన లాభాల్లో 15% శాతం వాటా, కాంట్రాక్టు కార్మికులకు పంపిణీ చేయాలని కోరుతూ.. సింగరేణి కాలరీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియూ) నాయకులు బుధవారం సింగరేణి యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. ఉదయం యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్ ఏరియా నాయకులతో, రామగుండం రెండవ ఏరియా జీఎం కార్యాలయంలో పర్సనల్ అధికారి వంశీ నీ కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణి కంపెనీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన లాభాలు సాధించిందని, సాధించిన లాభాలు కంపెనీ కార్మికులు, కాంట్రాక్టు కార్మికుల సమిష్టి కృషి ఫలితంగానే వచ్చాయన్నారు. అయితే లాభాల వాటా చెల్లింపులో కాంటాక్ట్ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కాంట్రాక్టు కార్మికులకు 5,500 ల రూపాయల బోనస్ చెల్లింపుగా ప్రకటించడంతో కాంట్రాక్ట్ కార్మికుల కృషికి తగిన ప్రతిఫలం అందకపోవడం విచారకరమన్నారు. సింగరేణి లాభాల్లో 15% వాటాను కాంట్రాక్టు కార్మికులకు హక్కుగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి పండగలను దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టు కార్మికులు కనీసం త్రికరణమైన బోనస్ పొందేల చర్యలు తీసుకోవాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు. ఇక వినతి పత్రం అందించిన వారిలో ఆయనతోపాటు యూనియన్ సభ్యులు బుచ్చమ్మ, లక్ష్మి, రమ, లావణ్య, భవాని, సదానందంలు ఉన్నారు.



# ముత్తారంలో ఎన్.ఎస్.ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ముత్తారం.సెప్టెంబర్.24.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్)ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.1969 సెప్టెంబర్ 24న భారత ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకుంటూ ఇంచార్జి ప్రిన్సిపాల్, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. రాజేశం మాట్లాడుతూ విద్యార్థుల ప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసమే అయినప్పటికీ,సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని అన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు విద్యాభ్యాసానికి ఆటంకం లేకుండా చేయవచ్చని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. శివదాస్, ఎన్.పూర్ణచందర్, వి. కృష్ణారెడ్డి,ఎన్. లింగమూర్తి, ఈ. శ్రీనివాస్,పి. జయ,ఐ. బన్సీలాల్, డా. జి. చంద్రమౌళి, పి. సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరూపించకపోతే గతంకటే రెట్టింపు శ్రాస్తి తప్పదు

## ◆ ఇట్లు తిమ్మాపూర్ మండల కాంగ్రెస్

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 23(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని రాంలీలా మైదానంలో దసరా వేడుకలకు రాంలీలా కమిటీ వసూళ్లు చేస్తుందంటూ మాజీ ఎమ్మెల్యే రసమయి వ్యాఖ్యలపై కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.కమిటీ అద్యక్షుడు కుంట రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...1996లో మహాత్మా నగర్ గ్రామస్తులు రాంలీలా పేరుతో కమిటీని ఏర్పాటు చేసి ఏటా వేడుకలకు ఎమ్మెల్యేను ముఖ్య అతిథిగా పిలవడమనే సాంప్రదాయాన్ని పాటిస్తుండగా గ్రామస్తులు చందాలు వేసుకుని జరిపే కార్యక్రమానికి అవాంతరాలు కలిగించాలనే ఉద్దేశంతో గత రెండేళ్లుగా కమిటీపై ఆదారాల్లేని ఆరోపణలు చేస్తున్నాడని, అసలు వసూళ్ళు చేసింది, తన సినిమాలకు, సొంత కార్యక్రమాలకు కమిటీని పదేళ్ళపాటు వాడుకున్నది రసమయేనని ఆరోపించారు. ఎప్పటిలాగే కమిటీ సభ్యులు మాత్రమే తమ సొంత ఖర్చులతో ఈ ఏడాది వేడుకలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారే కాని ఎవరి నుండి వసూళ్లకు పాల్పడలేదని అయినా కోటీ పదిహేను లక్షల వసూళ్లకు పాల్పడిందంటూ కమిటీపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యే ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీలో అవినీతి జరిగితే బహిర్గతం చేయాలని అంతేగాని తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రసమయిని హెచ్చరిస్తూ రాంలీలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను, ప్రజలను కుంట రాజేందర్ రెడ్డి కోరారు.కాంగ్రెస్ మాజీ మండలాద్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి మాట్లాడుతూ....గత పదేళ్ళలో రసమయి చేసినట్లుగా వసూళ్లతో హంగామాలు చేయకుండా ఎప్పటిలాగే గ్రామస్తులు



నిర్వహించినట్లు సాధారణంగానే కార్యక్రమం జరుగుతుందని దీనికి కాంగ్రెస్ శ్రేణులందరం తమవంతు సహకారాన్ని తప్పకుండా అందిస్తామని స్పష్టం చేశారు. కమిటీ అధ్యక్షుడి నిర్ణయం మేరకే కార్యక్రమం జరుగుతుండగా కమిటీకి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధమే లేదని నిరాధారమైన ఆరోపణలు చేయకుండా దమ్ముంటే సాక్షాదారాలతో పాత్రికేయుల ముందు చర్చకు రావాలని లేదంటే ప్రజలతో గతంలో జరిగిన దానికంటే రెట్టింపు శ్రాస్తే జరుగుతుందని రసమయిని మోరపల్లి హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేశ్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రెడ్డిగాని రాజు, మామిడి అనిల్ కుమార్, బూదారపు శ్రీనివాస్, గంకిడి లక్ష్మారెడ్డి, శ్రీగిరి రంగారావు, శ్రీనివాస్, పోలు రమేష్ ,అంజి,దావు సంపత్ రెడ్డి, ఎల్లారెడ్డి, రాము,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేయాలి

## ◆ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ ◆ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):-** సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని, జిల్లాలో ఘనంగా బతుకమ్మ పండుగ నిర్వహించడం కోసం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు, బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 21 నుండి 30 వరకు తెలంగాణ ఆడపడుచుల పండగ బతుకమ్మ వేడుకలు అధికారికంగా నిర్వహించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని జిల్లాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లా, మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని, బతుకమ్మ ఆడే ప్రదేశాలు చెరువులు కుంటలు దేవాలయాలు తదితర ప్రదేశాలలో ప్రభుత్వం సూచించిన ప్రకారం విద్యుత్ కాంతులతో సకల ఏర్పాట్లను చేయాలని సంబంధిత మున్సిపల్, పంచాయతీరాజ్, అన్ని విభాగాల సిబ్బందిని ఆయన ఆదేశించారు, దుర్గామాత విగ్రహాల నిమజ్జనం కోసం సూచించిన ప్రదేశాలలో క్రేన్స్ లైటింగ్ శానిటేషన్ రక్షణ( బందోబస్తు) ఏర్పాటు చేయాలని, మహిళలకు వేడుకలకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, స్త్రీ శిశు సంక్షేమ, మహిళా భద్రత, సఖి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, మెప్మా, స్వయం సహాయక బృందాలు, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ తదితర విభాగాల సంక్షేమ పథకాలు అమలు ప్రదర్శన ద్వారా బతుకమ్మ ఆటలు ఘనంగా నిర్వహించాలని సంబంధిత విభాగాలను ఆయన ఆదేశించారు, వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు తదితరులకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని, క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని ప్రతి ఒక్కరినీ , స్వచ్ఛంద సంస్థలను అన్ని వర్గాల వారిని ఈ వేడుకలలో భాగస్వామ్యులను చేయాలన్నారు, కలెక్టరేట్లోని అన్ని విభాగాల వారు పక్కా ప్రణాళికతో బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలని సూచించారు, జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులచే ఇతర కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్న, డిపిఓ హరిప్రసాద్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, అని విభాగాల జిల్లా అధికారులు, సెక్షన్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.





# వినియోగదారులకు మెరుగైన సేవలకు

## - టి జి యన్ పి డి సి ఎల్ యాప్ - పి. విజేందర్ రెడ్డి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనిర్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో భాగంగా సాంకేతిక పరంగా వినియోగదారులకు సౌకర్యంగా ఉండే విధంగా టి జి యన్ పి డి సి ఎల్ యాప్ను రూపొందించడం జరిగిందని , 20 ఫీచర్లతో టి జి యన్ పి డి సి ఎల్ యాప్ ఉందని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ పి. విజేందర్ రెడ్డి అన్నారు. మొదట వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లో ప్లేస్టోర్ లో టి జి యన్ పి డి సి ఎల్ అని టైపు చేసి డౌన్ లోడ్ చేసుకొని సేవలు పొందగలరని కోరుతున్నామన్నారు. రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్ : ఎక్కడైనా ఎటువంటి సంఘటన జరిగిన ఇందులో లొకేషన్ ద్వారా వినియోగదారుని ఫోన్ లోని కెమెరా నుండి ఆ సంఘటను ఫోటో తీసి పంపవచ్చు . తద్వారా రిపోర్ట్ నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుంది. వెంటనే ఆ అధికారి స్పందించి ఆ సమస్యను పరిష్కారం చేస్తారు. 2) కన్స్యూమర్ గ్రీవెన్సెస్: న్యూ కంప్లైంట్ : వినియోగదారునికి సంబంధించిన సమస్యలను నేరుగా ఇందులో పొందుపరచవచ్చును. వారి మీటర్ నెంబర్, సమస్య తాలూకు వివరాలు ఇందులో నమోదు చేస్తే ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుంది. విద్యుత్ కు సంబంధించిన ప్రతి అంశం పై ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఇందులో ఉందని వివరించారు. కంప్లైంట్ స్టేటస్: ఫిర్యాదు చేసిన సమస్య స్టేటస్ ను ఇందులో చూసుకునే సౌలభ్యం ఉందన్నారు. రి ఓపెన్ కంప్లైంట్: ఫిర్యాదు చేసిన సమస్య పై సంతృప్తి చెందక పోతే మరల పునరావృతం చేసుకునే వీలుందన్నారు .3) సెల్ఫ్ రీడింగ్ : ఇందులో వినియోగదారులు సెల్ఫ్ రీడింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది. ప్రతి నెల వారి విద్యుత్ బిల్లులను స్వయంగా సెల్ఫ్ మీటర్ రీడింగ్ చేసుకోవచ్చన్నారు . 4) పే బిల్స్: నెల వారి విద్యుత్ బిల్లులను వినియోగదారుల సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని చెల్లించవచ్చు. ఇది చాల సులభం, సౌకర్యవంతం, వేగవంతం, సురక్షితం. సమయం ఆదా చేసుకోవచ్చు. కేవలం రెండు నిమిషాల్లో చెల్లించవచ్చు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి-ఖాజీపూర్ గ్రామాల మధ్యగల మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి కేంద్ర నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... చొక్కారావుపల్లి-ఖాజీపూర్ గ్రామాల మధ్య వాగుపై వంతెన నిర్మాణానికి ఎదురు చూస్తున్న గన్నేరువరం మండల ప్రజల కోరిక నిధులు మంజూరుతో ఎట్టకేలకు తీరనున్నదన్నారు. వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి కేంద్రానికి ప్రతి పాదనలు పంపించడమే కాక నిదుల మంజూరుకై సంబంధిత మంత్రి నితిన్



గడ్కరీని పలుమార్లు సంప్రదించారని, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా వంతెన నిర్మాణానికి నిధులు మంజూరుకు గట్టి కృషి చేశారని కొనియాడుతూ బండి సంజయ్ కుమార్, రేవంత్ రెడ్డిల కృషితో వంతెన నిర్మాణానికి 77 కోట్ల రూపాయలను కేంద్రం మంజూరు చేసిందని పేర్కొంటూ వారిద్దరికి ఎమ్మెల్యే కవ్వంపల్లి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, చొక్కారావుపల్లి గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన స్రవంతి నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** శ్రీకల్ప సోషల్ సర్వీసెస్ జనగాం వారి ఆధ్వర్యంలో మహిళ లకు కుట్టు శిక్షణ, బ్యూటీషన్లు కోర్స్, హోమ్ నీడ్ ప్రోడక్ట్ షాంపూ, ఫినయిల్, సర్ఫ్ కోర్స్ లలో 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. మహబూబాబాద్ పరిసర గ్రామాల్లో ఉండే మహిళలు, యువతలు ఎందరో వాళ్ళ సొంత కాళ్లపై నిలబడాలి అనుకునే వాళ్ళకి మంచి అవకాశం. ఇంట్లో వాళ్లకి చేదోడు వాదోడు గా ఉండాలి అని ఉండే మహిళలకు మీ సంకల్పం కి మేము తోడుగా ఉంటాం అని చైర్మన్ కల్పలత, స్రవంతి నాయక్ తెలిపారు. అందులో భాగంగా మహబూబాబాద్ వాస్తవ్యులు స్రవంతి మోహన్ నాయక్ దంపతులకు కుమారుడు యాషిత్ శ్రీరామ్ నాయక్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమంన్ని ప్రారంభించం అని శ్రీకల్ప సోషల్ సర్వీస్ చైర్మన్ కల్పలత అన్నారు. ఆసక్తి గల మహిళలు నెహ్రూ సెంటర్ దగ్గర కామాక్షి లేడీస్ టైలర్స్ దగ్గరికి వెళ్ళి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. వివరాలకు స్రవంతి నాయక్ 90634 84855 నెంబర్ కి ఫోన్ చేసి వివరాలు కనుక్కోగలరని అన్నారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, బలాల సదనము సందర్శన..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (ది క్రైమ్ న్యూస్):** బాలల హక్కులపై అవగాహన పెంచాలని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలసదనము(బాలికల) వసతి గృహంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ.. బాలల అక్రమ రవాణా అంటే పిల్లలను వారి అనుమతి లేకుండా లేదా తల్లి తండ్రుల మోసం ద్వారా డబ్బు, లాభం లేదా ఇతర ప్రయోజనాల కోసం ఒక చోటు నుండి మరొక చోటుకి తరలించడం.ఇది చట్ట విరుద్ధం మరియు పిల్లల మౌలిక హక్కులను ఉల్లంఘించే ఘోర నేరం అని అన్నారు. భారత రాజ్యాంగము ప్రాథమిక హక్కులు విధులు న్యాయ సేవాధికార సంస్థ చట్టము ఉచిత న్యాయ సహాయము తదితరాలను గురించి న్యాయవాది వివరించారు. అనంతరం న్యాయ సేవాధికార సంస్థ బాలల అక్రమ రవాణా పై రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో బాలసదనము(బాలికల) వసతి గృహ సూపరింటెండెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కె.వి.కె ఆధ్వర్యంలో అడవిశ్రీరాంపూర్లో పెరటి కోళ్ల పంపిణీ





**ముత్తారం.సెప్టెంబర్.24.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం,కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఆధ్వర్యంలో బుధవారం పెరటి కోళ్ల పంపిణీ చేపట్టారు. గ్రామాన్ని మూడు సంవత్సరాల పాటు దత్తత తీసుకున్న కృషి విజ్ఞాన కేంద్రం పోషకాహార భద్రత,మహిళల స్వయం ఉపాధి అవకాశాల పెంపు దిశగా కార్యక్రమాలు చేపడుతోంది.ఈ సందర్భంగా డీఆర్డీఓ పీడీ కళిందిని మాట్లాడుతూ మహిళలకు అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం డాక్టర్ ఆమగంటి శ్రీనివాస్ అసిల్ జాతి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థిక లాభాలను గడించవచ్చని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, డాక్టర్లు భాస్కర్ రావ్, వినోద్ కుమార్, కళ్యాణి, కార్యదర్శి మల్లీశ్వరి, దొడ్డ బాలాజీ, మద్దెల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోగలరు

**మంథని, (ది క్రైమ్ న్యూస్): సెప్టెంబర్ 24**: మంథని ప్రెస్ క్లబ్, కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు గురువారం నిర్వహించడం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోగలరని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కరీంనగర్ మెడికవర్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపులో బిపి, షుగర్, టుడి ఎకో, జి ఆర్ బి ఎస్, ఈసీజీ, రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఉచిత క్యాంపును సద్వినియోగం చేసుకోగలరని ఆయన సూచించారు.



# ఆధ్యాత్మికం సేవా గుణాల కలబోత... ఈ యువత

## - దశాబ్ద కాలంగా భవాని మాత పూజలు - పలు సేవా కార్యక్రమాలు - చత్రపతి శివాజీ స్ఫూర్తితో ఆదర్శంగా నిలుస్తున్న యువత

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని దుర్గా భవాని కమిటీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరపడం మాత్రమే కాకుండా పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం. సనాతన ధర్మాన్ని భక్తి మార్గాన్ని భావితరాలకు అందించడంతో పాటు నేటి యువతరాన్ని చెడు మార్గాల వైపు వెళ్లకుండా చైతన్యవంతులను చేస్తున్నారు. యువత అంటే మార్పును ఆశించే నవతరం. తలుచుకుంటే ఏదైనా సాధించే ఆత్మవిశ్వాసం వారి సొంతం. అయినా కొంతమంది యువకులు చెడు వ్యసనాలకు బానిసలై పెడదోవ పడుతున్నారు. కొందరు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఆకాశానికి ఎదుగుతున్నారు. పొత్కపల్లి గ్రామానికి చెందిన దుర్గాభవాని కమిటీకి చెందిన యువకులు మాత్రం ఆధ్యాత్మికం తో పాటు సేవా కార్యక్రమాలు జరుపుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గత దశాబ్ద కాలంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను, విజయదశమి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు మేము సైతం అంటూ భక్తి భావంతో ముందుకు సాగుతున్నారు. పొత్కపల్లిలో ఉన్న అతి ప్రాచీన శక్తివంతమైన శివాలయాన్ని పునర్ నిర్మించడంలో కీలకపాత్ర పోషించడంతోపాటు నేటి యువతరాన్ని మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చైతన్య పరుస్తున్నారు. మద్యం,జూదం లాంటి చెడు వ్యసనా లతో భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు అంటూ హితబోధ చేస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను బేధ భావాలు లేకుండా ఒక్కటి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణాలు చేస్తూ ప్రమాదాల బారిన పడకూడదు అంటూ చైతన్యం తీసుకొస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా కట్న కానుకల ద్వారా వచ్చిన ఆదాయాన్ని పలు సేవా కార్యక్రమాలకు వినియోగిస్తూ నేటితరం యువతకు ఆదర్శంగా నిలబడుతున్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న దుర్గ భవాని కమిటీని అభినందిస్తూ... భవిష్యత్తులో ఇంకా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు మరింతగా విస్తృత పరచాలని మనసారా ఆకాంక్షిస్తూ... సర్వేజనా సుఖినోభవంతు, లోకా సమస్తా సుఖినోభవంతు.



...... రాగిడి మంగశ్రీనివాసరెడ్డి. సామాజిక కార్యకర్త జీలకుంట.

# ఫాస్ట్ ఫుడ్ తింటున్నారా.. అయితే తస్మాత్ జాగ్రత్త..!

**- నాణ్యత ప్రమాణాలు గాలికే.. - ప్రజల ప్రాణాలతో చెలగాటం..**

**- పట్టించుకునే నాథులే కరువు..**







**ఎండపల్లి,సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):** మీరు చూస్తున్నది నిజమే ఇది చెత్త కాదు మీరు రుచిగా ఎప్పుడు తినే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లోని న్యూడిల్స్. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో నిత్యం తయారిలో భాగంగా ఉడికించిన న్యూడిల్స్ అరబెట్టే క్రమంలో అరుబయట చెత్త కుప్పల సమీపంలో ఉంచడంతో క్రిమి కిటకాలు వాటిలో దొర్లుతూ దర్శనం ఇవ్వడంతో అటుగా వెళుతున్న బాటసారులు ఒక్కసారిగా కంగుతిన్నారు. ఒక్కవైపు వర్షాలు కురుస్తుండటంతో దోమలు క్రిమి కిటకాలు స్వైర విహారం చేస్తుంటే ఆహార పదార్థాలను భద్రపరిచే బాధ్యత మరిచి నిర్లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఇంకా వారు తరచుగా తయారీలో వినియోగించే పదార్థాల గురించి, వారు నిత్యం ఉపయోగించే గది గురించి చెప్పక్కర్లేదు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను తనిఖీ చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోని బాటసారుల ప్రాణాలకు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు

**మంథని, (ది క్రైమ్ న్యూస్): సెప్టెంబర్ 24** పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదవడంపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు జిల్లా కలెక్టర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. దాదాపు రెండు నెలల క్రితం డెమోక్రాటిక్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి వినతిపత్రం అందజేశారు. అందులో, జర్నలిస్టుల కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వారి పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులో కనీసం 50 శాతం రాయితీ కల్పించాలని కోరారు. ఈ వినతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సంప్రదించి, బుధవారం జిల్లా విద్యాశాఖ ద్వారా (ఆదేశాలు/సర్క్యులర్) జారీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్ కుమార్ డిజిఎఫ్ శాఖ మాజీ అధ్యక్షులు కల్లెపల్లి కుమార్ జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER (FAC): PEDDAPALLI
Present: Smt. D.Madhavi, M.A, B.Ed.

Rc.No.1373/B2/2019 Date:24.09.2025

Sub: School Education – Education to the children of Accredited, working Journalists of Peddapalli district – certain instructions issued to the management of Private recognized institutions to provide 50% fee concession for the academic year 2025-26 – Orders issued – Reg.

Ref: 1. Representation of the President of Telangana Union of Working Journalists Union (TUWJ-IJU), Peddapalli, dated: 11.06.2025.
2. Representation of the President of Democratic Journalists Federation, Peddapalli, dated: 17.06.2025.
3. Note approval of the District Collector, Peddapalli, dated: 24.09.2025.

All the Correspondents of Private Recognized Schools of Peddapalli district are hereby informed that, vide reference 1st and 2nd cited, the President of Telangana Union of Working Journalists (TUWJ-IJU) and Democratic Journalists Federation submitted appeals to the District Educational Officer, Peddapalli to provide 50% fee concession to the children of Journalists studying in Private Recognized Schools in Peddapalli district as they were unable to pay the fee to their children as they are living below poverty line.

Accordingly, in the reference 3rd cited, orders were issued to all the Correspondents of Private Schools to provide 50% fee concession to the children of Accredited, working Journalists in Peddapalli district on Humanitarian grounds for the academic year 2025-26.

Sd/- D.Madhavi
District Educational Officer (FAC)
Peddapalli


To
All the Correspondents of Private recognized School in the district.
All the Mandal Educational Officers in the district for necessary action.
Copy to the President of Telangana Union of Working Journalists (TUWJ-IJU) and Democratic Journalists Federation.
Copy submitted to the District Collector, Peddapalli in favour of kind information.

Djf. యూనియన్ జర్నలిస్టు అందరూ సద్వినియోగం చేసుకోగలరు మీ జాతీయ

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

◆ పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పేదలకు రేషన్ కార్డులు, ఇల్లు ఇవ్వకుండా వంచించింది ◆ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ◆ 28 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇండ్లు ఇవ్వకుండా బిఆర్ఎస్ వంచించిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి గ్రామాల్లో 28 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేసి వాటి నిర్మాణాలకు ముగ్గులు పోసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవునిపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ రూ. 5 కోట్లు మంజూరు చేసి బి.టి రోడ్డు నిర్మించడం జరుగుతుందని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు తెలిపారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు అరె సంతోష్, సంధవేణి రాజేందర్, చింతపండు సంపత్, బొక్కలా సంతోష్, అర్కూటీ సంతోష్,దొడ్డటి రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మణ్, అశోక్, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






# కేంద్ర మంత్రిని సన్మానించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**గన్నేరువరం, సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలో చొక్కారావుపల్లి ఖాజీపూర్ గ్రామాల మధ్య వంతెనకు నిధులు మంజూరు చేయించినందుకు కరీంనగర్ జిలా కేంద్రంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను బుధవారం పార్టీశ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వంతెనకు నిధుల మంజూరుకై చేసిన కృషి శ్లాఘనీయమని కేంద్ర మంత్రిని కొనియాడుతూ ఏళ్ల నాటి వంతెన కల సాకారం కానుండడంతో ఆ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం కరీంనగర్ చైతన్యపురిలోని మహాశక్తి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి,గన్నేరువరం, తిమ్మాపూర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి, బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, తిమ్మాపూర్ మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావు, నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ జీవితంలో కీలక ఘట్టం

**- ఉద్యోగులకు నిర్విరామంగా సేవలు అందించిన జి.ఎం ఫిట్జరాల్డ్ జేసురత్నం - ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎంకు ఆత్మీయ సన్మానం**




**రామగిరి, సెప్టెంబర్24(ది క్రైమ్ న్యూస్):** -పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు,అన్నారు. బుధవారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ వర్క్ షాప్స్, ఎనర్జీ మేనేజ్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ ఫిట్జరాల్డ్ జేసురత్నం ని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం లు మాట్లాడుతూ ఫిట్జరాల్డ్ జేసురత్నం సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు చాలా గొప్ప విషయం అని, జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకం ప్రారంభం అవుతుందని అన్నారు. జీవితంలో మనం చేసిన మంచి పనులు శాశ్వతంగా నిలిచి పోతాయని అందరికీ ఆదర్శమన్నారు. పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకట రమణ, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు రాజారెడ్డి, బి.సుదర్శనం, ఐలయ్య, షబ్బీరుద్దీన్, రాజేశ్వరి, మేఘన, మనోజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**ఎండపల్లి, సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్ ):** అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ముంజంపల్లి, మారేడుపల్లి గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను బుధవారం రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మారేడుపల్లి గ్రామానికి చెందిన 14మంది లబ్ధిదారులకు, ముంజంపెల్లి గ్రామానికి చెందిన 15మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ లను అందజేశారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్ళడం జరుగుతుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని,మొదటి విడతలో ఇల్లు రాని వారు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఎంత మంది అర్హులైన పేద లబ్ధిదారులు ఉంటే అంత మందికి ఇళ్లను మంజూరు చేస్తామని, ప్రభుత్వం నుండి అందించే రూ. 5లక్షల రూపాయలను దశల వారిగా లబ్ధిదారులకు అందియడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, నాయకులు పల్లె అశోక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇకపై మహిళా సంఘాల ద్వారానే యూరియా పంపిణీ

## ◆ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్







**తిమ్మాపూర్, సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా,శిశు వికాస కేంద్రంలో శిక్షణ పొందిన మహిళా డ్రైవర్లకు ధ్రువపత్రాల ప్రదానోత్సవాన్ని బుదవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మంత్రులు, పొన్నం ప్రభాకర్,దనసరి సితక్క, ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ...... ప్రస్తుతమున్న యూరియా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యూరియా పంపిణీ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రితో చర్చించి వచ్చే సీజన్ నాటికి మహిళా సంఘాల ద్వారా యూరియాను రైతులకు అందించే విధంగా కార్యాచరణ రూపొందించామని, మహిళా సంఘాలకు పంపిణీ బాధ్యతలు అప్పగించడంతో యూరియా కృత్రిమ కొరత, అక్రమ అమ్మకాల వంటి సమస్యలు తలెత్తవని మంత్రి స్పష్టం చేశారు. మహిళా ప్రాంగణం ఆవరణలో అదనపు ఆదాయానికి పెట్రోల్ బంక్ నెలకొల్పే యోచన త్వరలోనే కార్యరూపం దాల్చుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విశాల మైన మహిళా ప్రాంగణాన్ని పచ్చదనంతో కళకళలాడే విదంగా పచ్చదనం-పరిశుభ్రతను పెంచడాన్ని మహిళలందరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలని, దీనికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధచూపించాలని మంత్రి కోరారు. ఈ-ఆటో డ్రైవింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు రవాణాశాఖ నుంచి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లు అందిస్తామని,కరీంనగర్ స్ఫూర్తితో హైదరాబాద్ లో మహిళలకు డ్రైవింగ్ లో శిక్షణ ఇప్పించి లైసెన్స్ లు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమాని ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నియోజక వర్గంలో 3500 మహిళల పేరుపై ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా 47 బస్సులు కొనుగోలు చేయించి ఒక్కో సంఘానికి నెలకు 70 వేల రూపాయల ఆదాయం సమకూర్చి బస్సులకు మహిళలనే యజమానులు చేశామని, ప్రభుత్వపరంగా ఆర్థిక ప్రయోజనం పొందాలంటే 18 నుంచి 60 ఏళ్ల వయసు గల మహిళలు మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరాలని మంత్రి పొన్నం సూచించారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క మాట్లాడుతూ.... మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా మహిళా ప్రాంగణాలను తీర్చిదిద్దే తరుణంలో మూతపడ్డ మహిళా ప్రాంగణాలను తిరిగి తెరిపించడమే కాక రాష్ట్ర వ్యాప్తంగా 10మహిళా ప్రాంగణాలు ఉండగా వాటికి మౌలిక వసతులకు కోటి రూపాయల చొప్పున అందించి, మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాల కింద అందజేస్తున్నామన్నారు.కరీంనగర్ లోని కలెక్టర్, సీపీలకు గిరిజన ప్రాంతాల్లో పని చేసిన అనుభవం ఉందని, అందుకే సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని మంత్రి సీతక్క కొనియాడారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.... మహిళలు కోటీశ్వరులను చేసే విధంగా ముఖ్యమంత్రి అహరహం శ్రమిస్తున్నారని,మంత్రి సీతక్కను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. డ్రైవింగ్ లో శిక్షణ పొందిన 9 మందికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎలక్ట్రికల్ ఆటోలు సమకూర్చగా, తన వంతుగా రెండు ఆటోలు సమకూర్చినట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొంటూ ఆటోలకు మా అక్క ఆటో అంటూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామకరణం చేశారని ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ళ శారద, తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీసు కమిషనర్ గౌస్ ఆలం, ,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి,అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకాడే,అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ , ప్రాంగణం ప్రిన్సిపాల్ సుధారాణి, రవాణాశాఖ జిల్లా కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు 29న షెడ్యూల్ విడుదల



**రామగిరి, సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):-** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామపంచాయతీలు మండలాల పరిధిలో రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియ చేపట్టారు. మండలలోని ఎంపీటీసీలు సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీఓలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు పూర్తి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు.. సంబంధిత అధికారులతో కలెక్టర్లు సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు అందాయి. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలంటే పోలీసు, పోలింగ్ సిబ్బంది ఎక్కువ సంఖ్యలో అవసరం అవుతారని, అంత మొత్తం లో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమ వద్ద లేరని కలెక్టర్లు ఎన్నికల సంఘానికి నివేదించారు. తమ వద్ద ఉన్న సిబ్బంది ఆధారంగా రెండు, మూడు విడతల్లో పోలింగ్?నిర్వహించాలని కోరారు. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని చిన్న జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు ప్రతిపాదనలు పంపగా.. సమస్యాత్మక గ్రామాలు, మండలాలు ఉన్న జిల్లాల కలెక్టర్లు మాత్రం మూడు విడతల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని నివేదించినట్టు సమాచారం.ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తి కరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం జరిగిన రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు గోప్యంగా ఉంచారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో జారీచేసిన అనంతరమే రిజర్వేషన్లు ప్రక్రియకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ, బుధ, లేక గురువారం విడుదల చేయనుంది.మరోసారి ప్రభుత్వంతో సంప్రదించి ఎన్ని విడుతల్లో ఎన్నికలు నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకొనున్నారు. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ నెల 29న షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది, అక్టోబర్ రెండో వారంలో ఫస్ట్ విడత నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించింది, నవంబర్ 10 కల్లా సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది.

## కృషి, పట్టుదల లేకుండా ఏ కల సాకారం కాదు

- మనం ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరు
- డేర్ టూ డ్రీమ్' శిబిరం ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు





**రామగిరి, సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):-** యువతలో అపారమైన శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని, వారిని మనం ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ సిఖ్ సొసైటీ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా తూంకుంటలోని అలంకృత రిసార్ట్‌లో 'డేర్ టూ డ్రీమ్' పేరిట సిఖ్ యువత కోసం ఏర్పాటు చేసిన నాలుగు రోజుల శిక్షణ శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు.లి ఆలోచనలకు, ఆకాంక్షలకు పరిమితులు పెట్టుకోవద్దని ఈ సందర్భంగా యువతకు దిశా నిర్దేశం చేశారు. కలలు కనడం ఎంత ముఖ్యమో, వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడటం కూడా అంతే ముఖ్యమన్నారు. గెలుపోటముల గురించి ఆలోచించొద్దని, లక్ష్యాన్ని చేరుకునే వరకూ పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నించాలని సూచించారు. కృషి, పట్టుదల లేకుండా ఏ కల సాకారం కాదన్నారు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా, నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిఖ్ సొసైటీ ప్రతినిధులు తేజ్ దీప్ కౌర్, గగన్ కోహ్లీ, సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేత



రామగిరి, సెప్టెంబర్24(ది క్రైమ్ న్యూస్):- మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో గత రెండు రోజులుగా భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మేరా యువ భారత్, రామగిరి ట్రెండ్స్, యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు మండలాల బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ముఖ్యఅతిథిగా హజరై బహుమతులు అందజేశారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాట్మెంటన్, చెస్, 400 మీటర్ల రన్నింగ్, షాట్పుట్ పోటీల్లో మంథని జెఎన్టియు కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లోను ఆదిపత్యం చెలాయించి బహుమతులు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్ పాల్ ఎం. ఉదయ్ కుమార్, మై భారత్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి మహేష్ కుమార్, వరిపాలనాధికారి సుమన్ రెడ్డి, ఫిజికల్ డైరక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జిసునీల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ విజయ్పాల్, క్రీడాకారులు పాల్గోన్నారు.

## సీతారాంపురంలో పోషణ మాసం



**సీతారాంపురం, సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్ ):** మండల కేంద్రం లోని సీతారాంపురం అంగన్వాడీ సెంటర్లో బుధవారం రోజున పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా ర్యాలీ నిర్వహించి చిన్నారుల తల్లిదండ్రులుకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ ఆకు పాషా బేగం మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు బాలింతలు మొలకెత్తిన గింజలు,తాజా ఆకుకూరలు పండ్లు సీజనల్ ఫ్రూట్స్,చిరుధాన్యాలు రోజు తినే ఆహారంలో తీసుకోవాలని అన్నారు, ప్రతి ఒక్కరు వారి ఇంటి ఆవరణలో న్యూట్రిక్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఇ కార్యక్రంలో అంగన్వాడీ టీచర్. వాణి,నిర్మల, ఆయా సుశీల మంజుల,ఆశ వర్కర్ కవిత లావణ్య,బాలింతలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువలు వెంట వెంట శుభ్రపరచాలి

- గ్రామంలో ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలి
- కమాన్ పూర్ ఇన్చార్జి ఎంపిఓ అల్వాల మారుతి



**రామగిరి,సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండలంలోని ప్రతి గ్రామంలో వెంటవెంటనే మురికి కాల్వలను శుభ్రపరచాలని ఇన్చార్జి ఎంపిఓ అల్వాల మారుతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఆయన గ్రామ కార్యదర్శులు, కారోబార్లచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని అలాగే ఎప్పటికప్పుడు దోమల నివారణకు పాగింగ్ చేయాలని అన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా ఎక్కడైనా పైపులు లీకేజీ ఉన్నచో వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలని కారోబార్లకు, గ్రామ కార్యదర్శులను కోరారు. ప్రతి గ్రామ కార్యదర్శి తమ తమ గ్రామాల్లో విధుల్లో సక్రమంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శులు అంబటి శంకర్ బచ్చల ప్రసాద్ జంజర్ల అమల ఆమీనా బాను ముల్మూరు తిరుపతి, ప్రవళి, కారో బార్లు రాచకొండ భీమరాజు, బర్ల భూమయ్య, మరల రమేష్, సతీష్, సాగర్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు తగ్గ ఫలితమే ఈ అవార్డు

- కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం



**రామగిరి, సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):** హెల్పింగ్ హాండ్స్ సతీష్ కు శ్రమ కు తగ్గ ఫలితమే ఈ అవార్డు అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయనను తోటి మిత్రులు హెల్పింగ్ హాండ్ సభ్యులు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏదైనా ఆపద వచ్చినచో నేనున్నాను అంటూ ముందుకు వచ్చే సతీష్ కు అవార్డు రావడం హర్షనీయమని పేర్కొన్నారు. ఎవరికి ఆపద వచ్చినా తాను ముందుగా స్పందించి తమ హెల్పింగ్ హాండ్స్ లో ముందుగా తాను తన వంతుగా డబ్బులు వేసిన అనంతరం ప్రతి ఒక్కరికి సమాచారం ఇచ్చి వారిచే డబ్బులు జమ చేసి ఆపదలో ఉన్నవారికి అందజేయడం ఆపద్బాంధవుడు అని పేర్కొన్నారు. సతీష్ అలాగే రానున్న రోజుల్లో మరింత సేవలు చేయాలని వారు కొనియాడారు. ఇతనికి ఎన్ని అవార్డులు వచ్చినా ఇతని కష్టానికి అవార్డులు తక్కువే అని ఆయన పేర్కొన్నారు. అలాగే సామ్రాట్ రాజేష్ మరియు పెన్నును అందజేశారు. ఈ కార్యక్రమంలో నగునూరి నరసయ్య గౌడ్, గీసగోని శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ జాకీర్, డొంకెన విజయ్ నారగోని ప్రశాంత్ గౌడ్ సయ్యద్ నజీబ్,సాన సురేష్ కురుమ కల్వల సతీష్ ( తమ్ముడు) కీర్తి పూర్ణచందర్ ,నారగోని సరిత, ఎండి అజ్గర్, దయ్యాల రాజు, డి రమేష్, ఈరగోని సాయి, సీనియర్ జర్నలిస్టులు జబ్బర్ ఖాన్, ఆరేపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


## రక్తదానం చేసిన కమాన్ పూర్ బిజెపి నాయకులు



**రామగిరి, సెప్టెంబర్ 24(ది క్రైమ్ న్యూస్):-** మంథని బిజెపి పార్టీ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కమాన్పూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో మంథని లో 20 మంది బిజెపి సైనికులు రక్త దానం చేయడం జరిగింది. ఇందులో ఆసం శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ తిరుపతి గౌడ్, జంగేపల్లి శ్రీనివాస్, ఆరెల్లి రాజు, రాంపల్లి శరత్, పిడుగు రమేష్, ఇరుగు రాళ్ల భాను జంగేపల్లి సారయ్య తదితరులు కమాన్ పూర్ మండలం నుండి రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెద్దపెల్లి జిల్లా మాజి అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణరెడ్డి, పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మట్ట శంకర్, వడ్లకొండ తిరుపతి, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, పంతకాని విశ్వతేజ, ఇరువురాల భానుచందర్, పిల్లి చంద్రయ్య, పిడుగు రమేష్, గట్టు శ్రీనివాస్, జంగపల్లి సారయ్య, ఆసం శ్రీనివాస్, జంగపల్లి శ్రీనివాస్, మండల సంతోష్, బట్టి వంశీ, కాంపెల్లి శరత్, ఆరెల్లి రాజు తదితరులు హాజరయ్యారు.

## ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సెప్టెంబర్ 26, 27 తేదీలలో గ్రామపంచాయతీ ఎన్నికలకు నియమించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 26న ఉదయం 10 గంటలకు ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు, ఎలిగేడు జూలపల్లి ధర్మారం మండలాలు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు, శ్రీరాంపూర్ , పెద్దపల్లి మండలాలు కాకతీయ కళ్యాణ మండపం ఎన్టిపిసి నందు, పాలకుర్తి అంతర్గాం, రామగుండం మండలాలకు చెందిన ఎన్నికల అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు .సెప్టెంబర్ 27న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ నందు ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు, జేఎన్టీయూ మంథని నందు కమాన్ పూర్, రామగిరి, ముత్తారం మంథని మండలాల కు చెందిన ఎన్నికల అధికారులకు. శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.ప్రొసైడింగ్ అధికారుల ఆర్డర్ లు సంబంధిత ఎంపీడీవోలకు పంపించడం జరిగిందనీ, ఎంపీడీవోలు వారికి ఆర్డర్ కాపీలు సర్వ్ చేసి ట్రైనింగ్‌కు హాజరయ్యేటట్లు చూడవలసినదిగా తెలియజేశారు.

# అబ్రార్‌కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై

ప్రత్యర్థి ఎవరైనా సరే ఆసియా కప్‌లో పాకిస్థాన్ ఆటగాళ్ల తీరు మాత్రం మారడం లేదు. కవ్వింపు చర్యలు మ్యాచ్ మ్యాచ్?కూ పెరిగిపోతున్నాయి. తాజాగా శ్రీలంకతో మ్యాచ్?లోనూ మైదానం హీట్ ఎక్కింది. శ్రీలంక బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్, శ్రీలంక ప్లేయర్ వానిందు హసరంగను ఔట్ చేశాడు. అనంతరం హసరంగను రెచ్చగొట్టే విధంగా అబ్రార్ సెలబ్రేషన్ చేసుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఈ మ్యాచ్?లో తొలుత శ్రీలంక బ్యాటింగ్?కు దిగింది. అయితే లంక బ్యాటింగ్ అంత ఆశించిన స్థాయిలో సాగలేదు. 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి లంక కష్టాల్లో పడింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన హసరంగా, కమిందు మెండిస్?తో జత కట్టాడు. అతడితో భాగస్వామ్యం నిర్మించే బాధ్యత తీసుకున్నాడు. 13 బంతుల్లోనే 15 పరుగులు బాది (2 ఫోర్లు) మంచి టచ్?లో కనిపించాడు. అయితే అతడిని అబ్రార్ 12.1 ఓవర్ వద్ద ఓట్ చేశాడు. క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో అబ్రార్ తన అహంకారాన్ని ప్రదర్శించాడు. హసరంగ సిగ్నేచర్ సెలబ్రేషన్ (ఫోన్ కాల్)ను అబ్రార్ అనుకరించాడు. హసరంగను రెచ్చగొట్టే విధంగా అతడి వైపునకు కోపంగా చూస్తూ సెలబ్రేషన్ చేసుకున్నాడు.కాగా, 134 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో పాక్ అంత ఈజీగా నెగ్గలేదు. ఓపెనర్లు ఫర్హాన్ (24 పరుగులు), ఫకర్ జమాన్ (17) వేగంగా ఆడడంతో పాక్ త్వరగానే నెగ్గుతుందని అనిపించింది. కానీ, ఆరో ఓవర్లో ఒక బంతి గ్యాప్?లో ఓపెనర్లిద్దరూ పెవిలియన్ చేరారు. 5.5 ఓవర్ వద్ద జమాన్ భారీ షాక్?కు ప్రయత్నించగా, హసరంగ సూపర్ క్యాచ్ పట్టాడు.దీంతో పాక్?కు కౌంటర్?గా అబ్రార్? సెలబ్రేషన్?ను హసరంగ అనుకరించాడు. రెండు చేతులు కట్టుకొని 'పెవిలియన్?కు వెళ్లిపో' అన్నట్లు అబ్రార్ చేసే సెలబ్రేషన్?ను హసరంగా అనుకరించాడు. దీంతో అబ్రార్ తల కిందకు దించుకున్నాడు. ఇలా అబ్రార్?కు హసరంగ స్ట్రాంగ్? రిప్లై ఇచ్చాడు. ఈ ఇద్దరి మధ్య జరిగిన హీట్ సీన్స్? ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్? అయ్యాయి. ఈ మ్యాచ్?లో పాకిస్థాన్ కష్టం మీద నెగ్గింది. 134 రన్స్?ను 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇక మ్యాత్ అనంతరం షేక్?హ్యాండ్ ఇచ్చుకునే సమయంలో హసరంగ- అబ్రార్ ఒకరినొకరు ఎదురుపడ్డారు. మళ్లీ ఏదైనా గొడవ జరుగుతుందా అని అందరూ అనుకున్నారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఇద్దరూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి ఇరువురు ఒక హగ్ ఇచ్చుకున్నారు.

# ఐసీసీ ర్యాకింగ్స్‌లో అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్ ప్లేస్‌లో ఆసియా కప్‌లో రాణిస్తున్న టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ తాజా ఐసీసీ ర్యాకింగ్స్?లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్? ప్లేస్?లో ఉన్నాడు. అతడి తర్వాత ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ (844 రేటింగ్స్) రెండో ప్లేస్?లో ఉన్నాడు . ఇక టీమ్ఇండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. 791 రేటింగ్స్?తో ప్రస్తుతం తిలక్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. కెప్టెన్ సూర్యకమార్ కూడా (729 రేటింగ్స్) ఒక స్థానం మెరుగుపర్చుకొని ఆరో ప్లేస్? దక్కించుకున్నాడు. ఇలా టాప్ -10లో ముగ్గురు టీమ్ఇండియా ప్లేయర్లు ఉన్నారు. 25ఏళ్ల అభిషేక్ గతేడాదే అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 21 మ్యాచ్?లు ఆడిన అభిషేక్ 197.21 స్ట్రైక్ రేట్?తో 708 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. తాజా ర్యాంకింగ్స్?తో అభిషేక్ అరుదైన రికార్డ్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్?లో 900 రేటింగ్ పాయింట్లు సాధించిన భారత మూడో బ్యాటర్?గా అరుదైన ఘనత సాధించాడు. అభిషేక్? కంటే ముందు సూర్యకుమార్ యాదవ్ 912, విరాట్ కోహ్లీ (909 ఆల్?టైమ్ బెస్ట్) ఉన్నారు. భారత్ వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటను వెళ్లనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్?ల సిరీస్?లు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో ఉన్న అభిషేక్, ఈ పర్యటనతో వన్డేల్లోనూ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అతడి పేరను వన్డే సిరీస్?కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే మరో యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ గురించి ప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ లేజు. కానీ అభిషేక్?ను ఎంపిక చేస్తారని మాత్రం తెలుస్తోంది. మరోవైపు బౌలింగ్ విభాగంలో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్?లో రాణిస్తున్న అబ్రార్ ర్యాంక్?లో భారీ మార్పు వచ్చింది. అతడు 12 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 5లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం 703



రేటింగ్స్?తో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహ్మాన్ (660 రేటింగ్స్?) ఆరు స్థానాలు మెరుగుపడి టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం అతడు 9వ ప్లేస్?లో కొనసాగుతున్నాడు. ఇక ఈ లిస్ట్?లో భారత్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (747 రేటింగ్స్)తో టాప్‌లో ఉన్నాడు.

# అమెరికా క్రికెట్‌పై ఐసీసీ వేటు!

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇటీవల అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఐసీసీ తమ ప్రకటనలో ఈ సస్పెన్షన్‌కు గల పలు ప్రధాన కారణాలను స్పష్టం చేసింది. అమెరికా క్రికెట్ సంస్థ తమ సభ్యత్వ బాధ్యతలను నియమాలను సరిగా పాటించడంలో పదే పదే విఫలమైంది. ఒక పటిష్టమైన పాలనా వ్యవస్థను రూపొందించుకోవడంలో విఫలం కావడం ఈ నిర్ణయానికి ముఖ్యం కారణం. అమెరికా క్రికెట్ యునైటెడ్ స్టేట్స్ ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ నుండి నేషనల్ గవర్నింగ్ బాడీ హోదా పొందలేకపోయింది. ఇది ఒక జాతీయ క్రీడా సంస్థకు తప్పనిసరి.అమెరికా క్రికెట్ తీసుకున్న కొన్ని చర్యలు అమెరికాలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ క్రికెట్ క్రీడకు చెడ్డపేరు తెచ్చిపెట్టాయి. ఇది కూడా సస్పెన్షన్‌కు ఒక ప్రధాన కారణం.ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐసీసీ ఒక సంవత్సరం గడువు ఇచ్చినా, అమెరికా క్రికెట్ దాన్ని పాటించలేకపోయింది. అందుక, ఈ క్రీడ దీర్ఘకాల ప్రయోజనాలను కాపాడేందుకు సస్పెన్షన్ తప్పనిసరైందని ఐసీసీ పేర్కొంది. ఈ సస్పెన్షన్ అమెరికా జాతీయ జట్ల ఆటగాళ్లను ప్రభావితం చేయకుండా ఐసీసీ చర్యలు తీసుకుంది. అమెరికా పురుషుల, మహిళల జట్లు యథావిధిగా ఐసీసీ టోర్నమెంట్లలో పాల్గొనడానికి అనుమతించింది. దీనితో పాటు లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చాలనే ప్రయత్నాలు సజావుగా సాగేలా చూడటానికి కూడా ఐసీసీ హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి జాతీయ జట్ల నిర్వహణ, పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ఐసీసీ లేదా దాని ప్రతినిధులు పర్యవేక్షిస్తారు. దీని వల్ల ఆటగాళ్లకు మద్దతు లభించడంతో పాటు భవిష్యత్తు టోర్నమెంట్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సన్నాహాలు చేసుకోవచ్చు.అమెరికా క్రికెట్ తమ సభ్యత్వాన్ని తిరిగి పొందడానికి ఐసీసీ ఓ మార్గాన్ని చూపించింది. దీని కోసం ఒక సాధారణీకరణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ అమెరికా క్రికెట్‌తో కలిసి పనిచేసి, పాలనాపరమైన, ఆర్థికపరమైన, నియమ నిబంధనలకు సంబంధించిన సంస్కరణలను అమలు చేయడానికి మార్గనిర్దేశం చేస్తుంది. ఈ సంస్కరణలు ఎంతవరకు పురోగతి సాధించాయో కూడా ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఈ కమిటీ సూచనలను అమలు చేసి ఐసీసీకి సంతృప్తి కలిగేలా సంస్కరణలు చేపడితేనే అమెరికా క్రికెట్ సభ్యత్వం తిరిగి పునరుద్ధరించ్ బడుతుంది. అమెరికాలో క్రికెట్‌కు సంబంధించిన వివాదాలు ఇదే మొదటి సారి కాదు. గతంలో ఉన్న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా క్రికెట్ అసోసియేషన్ సంస్థను కూడా ఇదే తరహా పాలనా వైఫల్యాల కారణంగా 2017లో ఐసీసీ బహిష్కరించింది. దాని స్థానంలో అమెరికా క్రికెట్ ఏర్పడింది. 2024లో వెస్టిండీస్‌తో కలిసి టీ20 ప్రపంచ కప్ ను విజయవంతంగా నిర్వహించి నప్పటికీ.. అమెరికా క్రికెట్ బోర్డు తమ అంతర్గత సమస్యలను పరిష్కరించు కోలేకపోయింది. గత సంవత్సరం ఐసీసీ వార్షిక సమావేశంలో దీనికి ఒక ఏడాది గడువు ఇచ్చినా.. ఆ గడువు ముగియడంతో ఈ సస్పెన్షన్ నిర్ణయం తప్పనిసరైంది. ఈ తాజా పరిణామం అమెరికాలో క్రికెట్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది.

## ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు జైత్ర యాత్ర


### 51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాపై విజయం

### విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు దుమ్మురేపుతోంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత కుర్రాళ్ల జట్టు 51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా అండర్ 19 టీమ్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ(68 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 70), విహాన్ మల్హోత్ర(74 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 70), అభిజ్ఞాన్ కుందు(64 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు.కెప్టెన్ ఆయుష్ మాత్రే(0, 3/27) బ్యాటింగ్‌లో విఫలమైన బౌలింగ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత అండర్ 19 జట్టు 49.4 ఓవర్లలో 30 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా అండర్ 19 బౌలర్లలో విల్ బైరమ్ మూడు వికెట్లు తీయగా.. యశ్ దేశ్‌ముఖ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బార్టన్, స్నెల్లర్, జాన్ జేమ్స్, ఆర్యన్ శర్మ తలో వికెట్ తీసారు.అనంతరం ఆస్ట్రేలియా అండర్ 19 జట్టు 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌటైంది. జయ్‌డెన్ డ్రాపర్(72 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 107) సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్యన్ శర్మ(44 బంతుల్లో 2 ఫోర్లతో 38) పర్వాలేదనిపించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత అండర్ 19 బౌలర్లలో ఆయుష్ మాత్రే(3/27) మూడు వికెట్లు తీయగా.. కాన్షిక్ చౌహాన్(2/50) రెండు వికెట్లు పడగొట్టాడు. కిషన్ కుమార్, ఆర్ఎస్ అంబ్రిష్, ఖిలన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో సూర్యవంశీ కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది. ఇరు జట్ల మధ్య మూడో వన్డే శుక్రవారం బ్రిస్బేన్ వేదికగా జరగనుంది. అనంతరం ఇరు జట్ల మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. బ్రిస్బేన్ వేదికగానే సెప్టెంబర్ 30 నుంచి తొలి టెస్ట్,అక్టోబర్7నుంచిమకే వేదికగా రెండో టెస్ట్ జరగనుంది.

## బంగ్లాపై సరికొత్త చరిత్రకు సిద్ధమైన హార్దిక్



సియా కప్ సూపర్ ఫోర్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన తర్వాత, భారత క్రికెట్ జట్టు ఇప్పుడు బంగ్లాదేశ్‌తో తలపడేందుకు సిద్ధంగా ఉంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిస్తే నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. బంగ్లాదేశ్‌తో జరిగే ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి హార్దిక్ పాండ్యాపైనే ఉంటుంది. చరిత్ర సృష్టించడానికి అతను మైదానంలోకి దిగనున్నాడు. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ అంతర్జాతీయ టీ20ల్లో ఒక ప్రధాన మైలురాయిని చేరుకోవడానికి కేవలం మూడు వికెట్ల దూరంలో ఉన్నాడు. బంగ్లాదేశ్‌పై చరిత్ర సృష్టించాలని అతను లక్ష్యంగా పెట్టుకున్నాడు. అతను మూడు వికెట్లు పడగొట్టగలిగితే 100 వికెట్లు చేరుకుంటాడు. ఈ ఘనత సాధించిన రెండవ భారతీయ ఆటగాడిగా నిలుస్తాడు. ఈ ఘనత సాధించిన ఏకైక ఆటగాడు ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్. ఈ ఆసియా కప్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఈ ఘనత సాధించాడు.ఈ ఫార్మాట్‌లో హార్దిక్ పాండ్యా భారత జట్టు తరపున రెండవ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్, 118 మ్యాచ్‌ల్లో 26.63 సగటుతో 97 వికెట్లు పడగొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో ఉన్నాడు. హార్దిక్ ఇప్పటివరకు నాలుగు ఆసియా కప్ మ్యాచ్‌ల్లో మూడు వికెట్లు పడగొట్టాడు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన చివరి సూపర్ 4 మ్యాచ్‌లో, అతను మూడు ఓవర్లలో 29 పరుగులకు 1 వికెట్ తీసుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ 103 మ్యాచ్‌ల్లో 13.93 సగటుతో 173 వికెట్లు పడగొట్టి, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.టీమిండియా సమీకరణం చాలా సులభం. బంగ్లాదేశ్ లేదా శ్రీలంకను ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించుకుంటుంది. రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోతే వారు ఇతర జట్లపై ఆధారపడవలసి వస్తుంది. భారత జట్టు ఓడిపోతే, శ్రీలంక ఆశలు సజీవంగానే ఉంటాయి. అయితే, ఇది చాలా అసంభవం అనిపిస్తుంది.

# లంక ఫైనల్ ఛాన్స్ క్లిష్టం



ఆసియాకప్ 2025లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక ప్రస్తానం దాదాపుగా ముగిసింది. చావో రేవోలాంటి మ్యాచ్ లో పాక్ చేతిలో 5 వికెట్లతో పరాజయం పాలైంది. మంగళవారం దుబాయ్ లో జరిగిన సూపర్- 4 మ్యాచ్ లో టాస్ ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంక.. బ్యాటింగ్ వైఫల్యంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేసింది. ఆల్ రౌండర్ కమిందు మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (44 బంతుల్లో 50, 3 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. షాహిన్ షా అఫ్రిదికి మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18 ఓవర్లలోనే 5 వికెట్లకు 138 పరుగులు చేసి పాక్ పూర్తి చేసింది. ఆల్ రౌండర్ మహ్మద్ నవాజ్ (24 బంతుల్లో 38 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) బాధ్యాతాయుత ఇన్నింగ్స్ తో చివరికంటా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. బౌలర్లలో మహీషా తీక్షణ, వనిందు హసరంగాకు రెండేసి వికెట్లు దక్కాయి. తాజా ఓటమితో లంక టోర్నీ నుంచి దాదాపు నాకౌట్ కాగా, ఫైనల్ ఆశలను మాత్రం పాక్ సజీవంగా ఉంచుకుంది. బుధవారం భారత్, బంగ్లాదేశ్ మధ్య సూపర్-4 మ్యాచ్ జరుగుతుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లంకను షాహిన్ షా అఫ్రిదీ దెబ్బ తీశాడు. ఆరంభంలోనే ఓపెనర్లు పతుమ్ నిసాంక (8), వికెట్ కీపర్ బ్యాటర్ కుశాల్ మెండిస్ డకౌట్ తో పెవిలియన్ కు పంపాడు. దీంతో 18 పరుగులకే ఓపెనర్ల వికెట్లను లంక కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ చరిత్ అసలంక (20) కాసేపు వికెట్ల పతనాన్ని ఆపే ప్రయత్నం చేశాడు. మరో ఎండ్ లో మాత్రం కమిందు.. ఒంటరి పోరాటం చేశాడు. వేగంగా స్ట్రైక్ రొటేట్ చేస్తూ, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదాడు. అతనికి వనిందు హసరంగా (15), చమ్మిక కరుణరత్నే (17 నాటౌట్) చక్కని సహకారం అందించారు. ముఖ్యంగా కరుణరత్నే తో కలిసి 7వ వికెట్ కు 43 పరుగులను కమిందు నమోదు చేశాడు. ఈ క్రమంలో 43 బంతుల్లో ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. మిగతా బౌలర్లలో హారీస్ రవూఫ్, హుస్సేన్ తలత్ కు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేజింగ్ లో తలత్ జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్ లో రెండు వికెట్లను తీసిన తలత్.. బ్యాటింగ్ లో అజేయంగా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అంతకుముందు చిన్న టార్గెట్ ఛేజింగ్ లో పాక్ తడబడింది. టాప్, మిడిలార్డర్ తడబడటంతో ఒకదశలో 80 పరుగులకు సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో తలత్ (32 నాటౌట్) తో కలిసి నవాజ్ కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ముఖ్యంగా హసరంగా బౌలింగ్ లో వరుసగా ఫోర్లతో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. అదే జోరులో అబేధ్యమైన ఆరో వికెట్ కు 58 పరుగులు జోడించాడు. దీంతో పాక్ విక్టరీని ఖాయం చేసుకుంది.

## పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలు సజీవం



సూపర్ 4లో తమ రెండో మ్యాచ్?లో నెగ్గిన పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలను పాకిస్థాన్ సజీవంగా ఉంచుకుంది. తొలి మ్యాచ్?లో భారత్?తో ఓడిన పాక్, తాజాగా శ్రీలంకతో పోరుతో నెగ్గింది. 134 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాక్ అతి కష్టంమీద ఛేదించింది. చిన్న టార్గెట్?కే పాకిస్థాన్ చెమటోడ్చింది. 18ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పాక్ లక్ష్యాన్ని అందుకుంది. నవాజ్ (38లి పరుగులు బీ 24 బంతుల్లో 3%ఇ4, 3ఇ%6), తలాత్ (32లి పరుగులుబీ 30 బంతుల్లో 4%ఇ%4) పాక్ విజయంలో కీలక పాత్ర పోషించారు. లంక బౌలర్లలో తీక్షణ, హసరగం చెరో 2 వికెట్లు, చమీర 1 వికెట్ పడగొట్టారు. శ్రీలంకను తక్కువ స్కోర్?కే పరిమితం చేసిన పాకిస్థాన్, బ్యాటింగ్?లో అంత ఈజీగా రాణించలేదు. ఓ దశలో 11.1 ఓవర్లకు 80 పరుగులే చేసి 5 వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. కానీ నవాజ్, తలాత్ జాగ్రత్తగా ఆడారు. నెమ్మదిగా పరుగులు చేస్తూ విజయం వైపు నడిపారు. అతి కష్టంమీద విజయం అందించి, పాక్?ను ఫైనల్ రేసులో నిలిపారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 133 పరుగులే చేయగలిగింది. అఫ్రిది ధాటికి 18 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. నిసంక (8 పరుగులు), కుషాల్ మెండీస్ (0) ఔటయ్యారు. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. కెప్టెన్ అసలంక (20 పరుగులు), కుశాల్ పెరీరా (15 పరుగులు) ఇన్నింగ్స్‌ను కాస్త చక్కదిద్దారు. ఆ తర్వాత మళ్లీ పట్టు కోల్పోయింది. కమిందు మెండిస్ (50 పరుగులుబీ 44 బంతుల్లో 3%ఇ4, 2ఇ%6) పోరాటంతో శ్రీలంక ఆ మాత్రం గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. ఓ దశలో 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఆ జట్టును కమిందు ఆదుకున్నాడు. చివర్లో హసరంగ (15 పరుగులు), కరుణరత్నే (17) తలో చేయి వేశారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 3, రవూఫ్, హుస్సేన్ తలాత్ 2 వికెట్లతో ఆ జట్టును దెబ్బతీశారు.

.

# ఆసీస్‌కు భారీ ఆధిక్యం!

## ఆస్ట్రేలియా-ఏతో సన్నాహక సిరీస్

## తీవ్రంగా నిరాశపరిచిన భారత ఆటగాళ్లు

ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ సిరీస్‌లో భారత బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. వెస్టిండీస్ పర్యటనకు ముందు సన్నాహకంగా ఈ సిరీస్ ఆడుతున్న భారత ఆటగాళ్లు తీవ్రంగా నిరాశపర్చారు. టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్(11), దేవదత్ పడిక్కల్(1), ధ్రువ్ జురెల్(1), తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(1) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.సాయి సుదర్శన్(140 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 75) ఒక్కడే హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేయగా.. నారయణ్ జగదీషన్(45 బంతుల్లో 6 ఫోర్లతో 38)పర్వాలేదనిపించాడు. దాంతో భారత్-ఏ జట్టు 52.5 ఓవర్లలో 194 పరుగులకు కుప్పకూలింది. ఆస్ట్రేలియా బౌలర్లలో హెన్రీ థోర్న్టన్(4/36) నాలుగు వికెట్లు తీయగా.. టాడ్ ముర్ఫీ(2/48) రెండు వికెట్లు పడగొట్టాడు. విల్ సథర్లాండ్, కోరీ రోచిసియోలి, కూపర్ కొన్నోల్లీ చెరో వికెట్ తీసారు. దాంతో ఆస్ట్రేలియాకు 226 పరుగుల భారీ భాగస్వామ్యం దక్కింది.ఈ భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 16 పరుగులు చేసింది. క్రీజులో కెప్టెన్ నాథన్ మెక్స్వీనీ(11 బ్యాటింగ్) ఉండగా.. సామ్ కోన్‌స్టాన్(3), కాంప్‌బెల్ కెల్లవే(0), ఒలివర్ పీక్(1) నిరాశపర్చారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, గుర్నూర్ బ్రార్, మానవ్ సుతార్ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోర్ చేసింది. జాక్ ఎడ్వర్డ్స్(88), నాథన్ మెక్స్వీనీ(74), టాడ్ మర్ఫీ(76) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(5/107) ఐదు వికెట్లు తీయగా. గర్నూర్ బ్రార్ (3/75) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ చెరో వికెట్ తీసారు. వెస్టిండీస్‌తో సిరీస్‌కు ముందు భారత ఆటగాళ్ల వైఫల్యం ఆందోళనకు గురిచేస్తోంది.

## ఈ జబ్బులుంటే పచ్చి మామిడి ముక్కపై ఉప్పు, కారం కలిపి ఒక్కసారి తినండి..!

# మీ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికినట్టే..



మామిడికాయల్లో చక్కెర చాలా తక్కువగా ఉంటుంది. మధుమేహంతో బాధపడేవారు ఎలాంటి ఆందోళన లేకుండా పచ్చి మామిడి కాయలను ఎంచక్కా లాంగించేయొచ్చు. ఇలా తీసుకోవడం వల్ల శరీరంలో రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుంది. రక్తప్రసరణ సక్రమంగా జరిగితే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మామిడి రక్తపోటును తగ్గించడంలో కూడా సహాయపడతాయి. పచ్చిమామిడిలో మెగ్నీషియం, పొటాషియం,సంపూర్ణం గా లభిస్తాయి. కాబట్టి, పచ్చి మామిడికాయ తినడం గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పచ్చి మామిడికాయ తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలోకి వస్తే అనేక వ్యాధులను నయం చేస్తుంది. మామిడికాయలో జీర్ణక్రియకు



అవసరమైన అమైలేస్ అనే డైజెస్టివ్ ఎంజైమ్‌లు ఉంటాయి. అమైలేస్ ఎంజైమ్‌లు సంక్లిష్ట కార్బోహైడ్రేట్‌లను మాల్టోస్, గ్లూకోజ్ వంటి చక్కెరలుగా మార్చడంలో సహాయపడతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి మామిడికాయలు ఉత్తమ ఔషధం. మామిడిలో ఉండే ఎనెనిన్ కొవ్వు, కొలెస్ట్రాల్, చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. దీని ద్వారా మామిడి కూడా బరువు నియంత్రణలో సహాయపడుతుంది. పచ్చి మామిడి కాయ వేసవి వేడిమి ప్రభావాన్ని తగ్గిస్తుంది. శరీరంలో నీటి శాతం పెంచేందుకు పచ్చి మామిడి తింటారు. ఇమ్యునిటీ ని తిరిగి పొందాలంటే పచ్చి మామిడి దోహదం చేస్తుంది. పచ్చిమామిడిలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. కాబట్టి పచ్చి మామిడి ముక్కలపై కాస్త ఉప్పు, కారం దట్టించి తింటే.. ఇమ్యునిటీ ని పెంచేందుకు సహకరిస్తుంది. అంతేకాదు.. పచ్చి మామిడి కాయ తినటం వల్ల వేసవిలో వచ్చే సమస్యల నుంచి రక్షించుకోవచ్చు. పచ్చి మామిడి కాయలో లభించే ఫెనోల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా లభిస్తాయి. అది క్యాన్సర్ వల్ల వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మామిడి కాయ శరీరంలో వచ్చే వాపులను తగ్గిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. పచ్చి మామిడి కాయ తినడం వల్ల చర్మం సంరక్షిస్తుంది. పచ్చిమామిడి తినడం వల్ల మొటిమలు, మొటిమల వల్ల ఏర్పడే మచ్చలు, కంటికింద చారలు, గుంటలు పడడం, రకరకాల సమస్యలను దూరం చేస్తుంది.

## మధుమేహులకు అద్భుత మెడిసిన్ మంజిష్ట ..!ఇలా వాడితే షుగర్ కంట్రోల్..?

మధుమేహం.. ఇప్పుడు మన దేశంలో ఒక మహమ్మారిలా విస్తరిస్తోంది. ఒక లెక్క ప్రకారం, ప్రస్తుతం దేశంలో మధుమేహంతో బాధపడుతున్న వారి సంఖ్య 10 కోట్లకు పైగా ఉంది. ప్యాంక్రియాస్ తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయడం ఆపివేసినప్పుడు లేదా ఇన్సులిన్ ఉత్పత్తి చేయబడి సరిగ్గా పని చేయనప్పుడు వారు మధుమేహాన్ని ఎదుర్కొంటారు. అటువంటి పరిస్థితిలో ఆహారం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అవసరానికి మించి పెరుగుతాయి. ఈ పరిస్థితిని మధుమేహం అంటారు. ప్రస్తుతం మధుమేహానికి ఖచ్చితమైన చికిత్స లేదని మనందరికీ తెలిసిందే. అయితే మంచి జీవనశైలి, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఈ తీవ్రమైన వ్యాధిని చాలా వరకు నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇదీ కాకుండా, ఆయుర్వేదంలో ఇటువంటి అనేక మూలికలు ప్రస్తావించబడ్డాయి. ఇవి మధుమేహం పరిస్థితిని నియంత్రించడంలో సహాయపడతాయి. అటువంటి ఆయుర్వేద



మూలికల గురించి ఇక్కడ తెలుసుకుందాం.. మంజిష్ట.. ఈ ఆయుర్వేద మూలిక మధుమేహ రోగులకు ఔషధం.. దీని శాస్త్రీయ నామం రూబియా కార్డిఫోలియా ఎల్. ఆయుర్వేదం కాకుండా అనేక ఆరోగ్య నివేదికలు కూడా ఈ హెర్బ్ మధుమేహం నిర్వహణలో తోడ్పడుతుందని చెబుతున్నాయి. సైన్స్ ప్రకారం, మంజిష్ట హైపోగ్లైసీమిక్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. దీని కారణంగా భోజనం తర్వాత శరీరంలో చక్కెర మొత్తం పెరగడానికి అనుమతించదు. ఇది కాకుండా, ఈ ఆయుర్వేద మూలికలో కొన్ని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మధుమేహ సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. మంజిష్ట దాని వేడి స్వభావం కారణంగా శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్ తగ్గించడం ద్వారా జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తిన్న వెంటనే శరీరంలో చక్కెర తగ్గుతుంది. మళ్లీ పెరగదు. ఇది కాకుండా, మంజిష్ట ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఎలా తీసుకోవాలంటే. ఒక చెంచా మంజిష్ట పొడిని ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లతో కలిపి భోజనం, రాత్రి భోజనం తర్వాత క్రమం తప్పకుండా తీసుకుంటే మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పద్ధతిని అనుసరించడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## బొప్పాయితో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు.. కానీ దీన్ని ఇలా తింటేనే మంచిది!



బొప్పాయి.. అందరికీ అందుబాటులో ఉండే చవకైన రుచికరమైన, జ్యూసీ పండు. ఇది వేసవి కాలంలో తినడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది చాలా తీపి మరియు జ్యూసిగా ఉంటుంది, ఇది తిన్న తర్వాత చాలా తాజాగా అనిపిస్తుంది. బొప్పాయి చాలా రుచికరమైన పండు, ఇందులో అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇందులో ఉండే పాపిన్ అనే ఎంజైమ్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలో కూడా సహాయపడతాయి. అంతే కాదు బొప్పాయి తినడం వల్ల చర్మానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. అంతేకాదు.. బొప్పాయిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోండి. బొప్పాయి ప్రయోజనాలు: షుగర్‌ని నియంత్రించడం నుండి బరువు తగ్గడం వరకు, ఉదయాన్నే ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బొప్పాయి చాలా రుచికరమైన పండు. ఇందులో అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇందులో ఉండే పాపిన్ అనే ఎంజైమ్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అందువల్ల, బొప్పాయిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి. బొప్పాయిలో పపైన్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ ఎంజైమ్ ప్రోటీన్లను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. బొప్పాయి సహజమైన భేదిమందు కూడా. ఇది మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందించడంలో కూడా సహాయపడుతుంది. అందువల్ల, ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తినడం వల్ల ప్రేగుల కదలిక మెరుగుపడుతుంది. ఉబ్బరం సమస్యను నివారిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి: బొప్పాయిలో యాంటీ–ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌ని తగ్గిస్తుంది. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఇది కెరోటినాయిడ్స్ వంటి యాంటీ–ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా అనేక వ్యాధులను నివారిస్తుంది. గుండెకు ప్రయోజనకరం: బొప్పాయిలో విటమిన్ సి, యాంటీ–ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందువల్ల, బొప్పాయి తినడం ఆరోగ్యకరమైన గుండెకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది: బొప్పాయిలో లైకోపీన్, విటమిన్ సి ఉన్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌ని తగ్గిస్తుంది. అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. డార్క్ స్పాట్స్‌తో పాటు ముడతలు, ఫైన్ లైన్‌లను తగ్గించడంలో కూడా ఇది చాలా సహాయపడుతుంది. ఫలితంగా మెరిసే, ఆరోగ్యకరమైన చర్మం ఏర్పడుతుంది. రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది: బొప్పాయిలో ఉండే ఫైబర్ బ్లడ్ షుగర్ నియంత్రణలో సహాయపడుతుంది . ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో చాలా సహాయపడుతుంది. కడుపు నిండుగా ఉంటుంది: బొప్పాయిలో ఫైబర్ ఉంటుంది. ఇది చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. దీని కారణంగా, అతిగా తినాలనే కోరిక ఉండదు. బరువు పెరగడం లేదా ఉబ్బరం వంటి సమస్యలను నివారించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

## మారేడు దళం.. సర్వ రోగాలకు దివ్యౌషధం..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే ప్రయోజనాలు అమోఘం..

బిల్వ పత్రం.. మారేడు దళం.. ఆ మహా శివుడికి అత్యంత ప్రితికరమైనది. పరమ శివుడిని ప్రసన్నం చేసుకోవాలంటే..చెంబు నీళ్లు, ఒక్క మారేడు దళం సమర్పిస్తే చాలని భక్తుల విశ్వాసం. ఎటువంటి ఆడంబరాలు లేకపోయినా బిల్వదళం అర్పిస్తే ఆ పరమేశ్వరుడు సంతోషిస్తాడని అంటారు. అయితే ఈ మారేడు దళం కేవలం పూజకు మాత్రమే కాదు.. ఆరోగ్యానికి కూడా చాలామంచిదని ఆయుర్వేద నిపుణుల చెబుతున్నారు. మారేడులో విటమిన్లు ఎ, బి1, బి2, సి, ఖనిజాలు, కాల్షియం, పొటాషియం, ఇనుముతో కూడిన అనేక పోషకాలున్నాయి. ముఖ్యంగా వేసవికాలంలో ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో మారేడు ఆకులు తింటే బోలెడు ఆరోగ్యప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులోని ఔషధ గుణాలు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మారేడు ఆకులు.. ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేస్తుంది. దీనిని తినడం వల్ల గుండె జబ్బులు, కాలేయ సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. ఖాళీ కడుపుతో బెల్‌పత్రి తింటే ఎన్నో ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో మారేడు ఆకులను తీసుకుంటే, అందులో ఉండే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మారేడు ఆకులలో ధమనులు గట్టిపడకుండా నిరోధించే గుణం వుంది. ఇవి గుండెను వ్యాధుల నుండి రక్షిస్తాయి. బిల్వ పత్రంలో పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల రక్తపోటుతో బాధపడేవారికి మేలు చేస్తుంది. బిల్వపత్రంలో ఉండే ఐరన్ రక్తంలో ఎర్ర రక్త కణాలు, హిమోగ్లోబిన్ కౌంట్‌ను పెంచుతుంది. బిల్వ పత్రంలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండటం వల్ల ఇది శరీరానికి తగినంత శక్తిని అందిస్తుంది. మారేడుతో అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. తరచూ మీకు నోటిపూతతో ఇబ్బంది పడేవారు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో బెల్ పత్రి తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం మీరు నాలుగు మారేడు ఆకులు తీసుకుని పచ్చిగానే నమిలి తినవచ్చు. అంతేకాదు..మధుమేహం బాధితులకు సైతం ఇది మందుగా పనిచేస్తుంది. బిల్వ పత్రం అతిసార, మొలలు, చక్కెర వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తుంది. డయాబెటిక్ పేషెంట్ ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో బెల్‌పత్రిని తీసుకోవచ్చు. ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ ఆకులు తినటం వల్ల గ్యాస్, అసిడిటీ, అజీర్ణం నుండి ఉపశమనం లభిస్తుంది. మారేడులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకలను బలోపేతం చేయడానికి, బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. జ్వరం, జలుబు, దగ్గు మరియు అలెర్జీలతో బాధపడేవారికి బెల్పత్రి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వేసవిలో ఉదయాన్నే పరగడుపున ఈ పచ్చి ఆకును తింటే ఈ ప్రయోజనాలు పొందుతారు. మలబద్ధకం లేదా ఉదయం సరిగ్గా కడుపుని ఖాళీ చేయని సందర్భాల్లో తక్షణ ఉపశమనం పొందడంలో మారేడు ఆకులు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది మీ పొట్టను శుభ్రపరచడమే కాకుండా మీ చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. బెల్ పత్రిని ఎలా తీసుకోవాలి? కొన్ని ఆకులను తీసుకుని నీటితో శుభ్రం చేసి వాటిని అలాగే నమిలి తినేయండి. లేదంటే మారేడు ఆకులో కాస్త నల్ల ఉప్పు వేసి కొద్దిగా వేడి చేసి తినవచ్చు. బేల్‌పత్రిని ఒక గ్లాసు నీటిలో మరిగించి దాని కషాయాన్ని కూడా సేవిస్తారు.



## మీరు మర్చిపోయి కూడా లెమన్ వాటర్ తాగకండి..! అది మీ ఆరోగ్యానికి మేలు కంటే హాని చేస్తుంది!



లెమన్ వాటర్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. దాని ఆరోగ్య ప్రయోజనాల కారణంగా మనలో చాలా మంది ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాస్ లెమన్ వాటర్ తాగడం అలవాటుగా చేసుకున్నారు. ఇది శరీరాన్ని డిటాక్స్‌ఫై చేసి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. నిమ్మకాయ నీటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అయితే నిమ్మరసం తాగడం వల్ల కొంతమందికి హాని కలుగుతుందని మీకు తెలుసా? అవును, లెమన్ వాటర్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో అనేక సమస్యలు వస్తాయి ..కాబట్టి..ఎలాంటి వ్యక్తులు నిమ్మరసం తాగకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. ఎసిడిటీ సమస్య ఉన్నవారు.. ఎసిడిటీ సమస్యలతో బాధపడేవారు లెమన్ వాటర్ ఎక్కువగా తీసుకోవడం మానుకోవాలి. వాస్తవానికి, ఇది పెద్ద మొత్తంలో సిట్రిక్ యాసిడ్ ను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో ఆమ్లతను మరింత పెంచుతుంది. దీని కారణంగా మీరు ఇతర కడుపు సంబంధిత సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. దంత సమస్యలు ఉన్నవారు .. దంత సమస్యలు ఉన్నవారు లెమన్ వాటర్ తాగడం మానుకోవాలి. నిమ్మకాయల్లో ఉండే యాసిడ్ పంటి ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. ఇది దంతాలలో సున్నితత్వ సమస్యలను కలిగిస్తుంది. మీకు దంత సమస్యలు ఉంటే, దానిని తీసుకునే ముందు మీ దంతవైద్యుడిని సంప్రదించండి. ఎముక సంబంధిత సమస్యలు ఉన్నవారు .. ఎముక సంబంధిత సమస్యలతో బాధపడేవారు నిమ్మరసం తాగకూడదు. నిమ్మరసం ఎక్కువగా తాగడం వల్ల మీ ఎముకలు దెబ్బతింటాయి. వాస్తవానికి, ఇందులోని యాసిడ్ కారణంగా, ఎముకలలో కాల్షియం తీవ్రమైన కోతను అనుభవిస్తుంది. ఇది మూత్రం ద్వారా విసర్జించబడుతుంది. దీని కారణంగా ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. లోపల నుండి బోలుగా మారతాయి. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు.. కిడ్నీ వ్యాధితో బాధపడేవారు నిమ్మరసం తాగకూడదు. ఇది మూత్రపిండాలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడేవారు దీనిని పొరపాటున కూడా తీసుకోరాదు. హార్ట్ బర్న్ సమస్య.. హార్ట్ బర్న్ సమస్యతో బాధపడేవారు నిమ్మరసం తాగడం మానుకోవాలి. వాస్తవానికి, ఇది పెప్సిన్ అనే ఎంజైమ్‌ను సక్రియం చేస్తుంది. అంతే కాకుండా దీన్ని రోజూ తీసుకోవడం వల్ల పెప్టిక్ అల్సర్ సమస్య పెరుగుతుంది.

## ఈ వ్యాధులను తరిమికొట్టే సీతాఫలం.. ఆకులు కూడా అమృతమే!



సీతాఫలాన్ని ఆంగ్లంలో "కస్టర్డ్ యాపిల్" అంటారు . ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న భారత ఉపఖండంలో ప్రసిద్ధి చెందిన పండు. సీతాఫలం మాత్రమే కాదు, దాని ఆకులు కూడా చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. దీని ఆకులను ముఖ్యంగా ఆయుర్వేదంలో చాలా ఉపయోగకరంగా భావిస్తారు. ఎందుకంటే ఇది అనేక ఆరోగ్య సమస్యలను నయం చేస్తుంది. మీరు సీతాఫలం ఆకులను జ్యూస్, డికాక్షన్ లేదా టీ రూపంలో తీసుకోవచ్చు. ఇది శరీరానికి అనేక పోషకాలను అందిస్తుంది. మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. సీతాఫలం ఆకులు మన ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయో తెలుసుకుందాం. సీతాఫలం ఆరోగ్య ప్రయోజనాలు: సీతాఫలం ఆకుల్లో ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, ఐరన్, ఫైబర్, కాల్షియం కూడా ఉన్నాయి. ఇందులో చాలా యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, శరీరాన్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. శరీరంలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందించే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. డయేరియా సమస్య నుండి ఉపశమనం: సీతాఫలం ఆకులను తీసుకోవడం వల్ల అనేక పొట్ట సంబంధిత సమస్యలు నయమవుతాయి. సీతాఫలంలో టానిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది అతిసారాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే ఈ ఆకులో ఉండే పీచు అజీర్ణ సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. గ్యాస్ ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. అధిక రక్తపోటు సమస్య నుండి ఉపశమనం: సీతాఫలం ఆకుల్లో పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇది అధిక రక్తపోటు సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే సీతాఫలం ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో శక్తి పెరుగుతుంది. చర్మానికి మేలు చేస్తుంది: సీతాఫలం ఆకులు చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇందులోని విటమిన్ సి చర్మానికి పూర్తి పోషణను అందిస్తుంది. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మానికి పోషణను అందిస్తాయి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దద్దుర్లు, మొటిమల వంటి చర్మ సమస్యల నుండి ఉపశమనం పొందుతాయి. క్యాన్సర్ నుండి రక్షిస్తుంది: సీతాఫలం ఆకుల్లో క్యాన్సర్ నిరోధక శక్తి ఉందని చాలా అధ్యయనాలు కనుగొన్నాయి. సీతాఫలంలో ఉండే ఫైటోకెమికల్స్ యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాల వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి మరియు విటమిన్ ఎ పోషకాలు క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో సహాయపడతాయి.

## పుట్టగొడుగులు తింటే యూరిక్ యాసిడ్ పెరుగుతుందా? ఎలాంటి కూరగాయలు తీసుకోవాలి?

ఎలివేటెడ్ యూరిక్ యాసిడ్ ఈ రోజుల్లో సాధారణ సమస్యలలో ఒకటిగా మారుతోంది. ఇది జీవక్రియ రుగ్మత, దీనిలో శరీరం ప్యూరిన్‌లను జీర్ణించుకోలేకపోతుంది. అవి ఎముకలలో పేరుకుపోవడం ప్రారంభిస్తాయి. ఇది చేతులు, కాళ్లు, మణికట్టు చుట్టూ పేరుకుపోతుంది. తరువాత గౌట్ సమస్యలను కలిగిస్తుంది. ఇలా శరీరంలో ప్యూరిన్స్ పెరగడం వల్ల ఎముకల్లో ఖాళీలు ఏర్పడి వాపులు వస్తాయి. దీంతో కీళ్లలో దృఢత్వం, నొప్పి వస్తుంది. అటువంటి పరిస్థితుల్లో ప్యూరిన్ పెంచే ఆహారాలకు దూరంగా ఉండాలి. ఇంతకీ మష్రూమ్ తినడం వల్ల యూరిక్ యాసిడ్ పెరుగుతుందో లేదో తెలుసుకుందాం? పుట్టగొడుగులలో యూరిక్ యాసిడ్ పెంచడానికి పని చేసే ప్రోటీన్లు మంచి మొత్తంలో ఉంటాయి. ఇది మీ ఎముకలలో పెరగడం మొదలవుతుంది. వాపు పెరుగుతుంది. నిజానికి, మీరు పుట్టగొడుగులను తిన్నప్పుడు శరీరం వాటిని జీర్ణం చేస్తుంది. ప్యూరిన్లను విసర్జిస్తుంది. ఈ ప్యూరిన్ ఎముకలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. అడపాదడపా నొప్పిని కలిగించే సమస్యను సృష్టిస్తుంది. మీరు ప్రోటీన్ అధికంగా ఉండే ఇతర ఆహారాలను తిన్నప్పుడు ఈ నొప్పి తీవ్రమవుతుంది. అందుకే యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటే లేదా మీకు గౌట్ సమస్య ఉంటే పుట్టగొడుగుల వినియోగాన్ని నివారించండి. మీ యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటే, మీరు పుట్టగొడుగులకు బదులుగా అధిక ఫైబర్ ఫుడ్స్ తినవచ్చు. వోట్స్, గంజి, నారింజ వంటి పండ్లు వంటివి. ఇది కాకుండా మీరు ఈ సమస్యలో చాలా ఉపయోగకరంగా ఉండే మొలకెత్తిన ధాన్యాలను కూడా తీసుకోవచ్చు. ఈ పరిస్థితులన్నింటిలో మీరు పుట్టగొడుగులకు బదులుగా ఈ ఆహారాన్ని తినాలి. ఇది కాకుండా మీరు ఆకుకూరలు, పసుపు వంటి వాటిని తీసుకోవాలి. ఇది కాకుండా మీరు చియా గింజలను తినవచ్చు. గోరువెచ్చని నీరు తాగవచ్చు. ఈ పదార్థాలు యూరిక్ యాసిడ్ తగ్గించడంలో కూడా సహాయపడతాయి.


# మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణం

**● రూ 525.36 కోట్ల వ్యయంతో పనులు : ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి పొంగులేటి**





**ఖమ్మం, సెప్టెంబర్24:** ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపునకు గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు- లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు-బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటు-న్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు- అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటు-ంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్‌మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యుమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగుకు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రి-టైనింగ్ వాల్ తో పాటు-, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ కఒ÷ నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఖమ్మం అర్బన్ మండలంలో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ పక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు-, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటు-ంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది. మున్నేరు రీ-టైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.



# రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యం స్వాధీనం

## మండలిలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**అమరావతి, సెప్టెంబర్24:** పౌరసరఫరాల వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు. కాకినాడ పోర్టులో 3, విశాఖలో 3, నెల్లూరులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు- చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఏడాదిలోనే స్వాధీనం చేసుకున్నట్లు- వివరించారు. -కై-కలూరు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రూ.5.45 కోట్ల విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించారన్నారు. రెండు రోజుల్లో ఈ అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై న్యాయ విచారణ

## రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ డిమాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్24** అహ్మదాబాద్‌లో జరిగిన 171 విమాన ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడిని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఎఫ్ఐపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ రాసింది. ఈ లేఖను సోమవారం అంటే.. సెప్టెంబర్ 22వ తేదీన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రాసింది. కానీ ఈ లేఖ బుధవారం బహిర్గతమైంది. అయితే ఈ ప్రమాదంపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వైఖరిపై ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ పెదవి విరించింది. ఆ క్రమంలో ఏఏఐబీపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఏఏఐబీ దర్యాప్తు.. విమానయాన రంగంలోని పైలట్ల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపు అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు.. ఈ విచారణలో భాగంగా 171 విమాన ప్రమాదంలో మరణించిన పైలట్ సబర్వాల్ నివాసానికి ఏఏఐబీ అధికారులు ఆగస్ట్ 30వ తేదీన వెళ్లారు. ఆ క్రమంలో కెప్టెన్ సబర్వాల్ తండ్రితో ఏఏఐబీ అధికారులు వ్యవహరించిన తీరుపై ఎఫ్ఐపీ ఆక్షేపించింది. ఈ ఏడాది జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని సెకన్లకే విమానం హాస్టల్ భవనంపై కుప్పకూలింది. దీంతో ఒక్కరు మినహాయించి.. విమాన ప్రయాణికులతోపాటు- హాస్టల్‌లో భోజనం చేస్తున్న మెడికోలు సైతం మరణించారు. ఈ ప్రమాదంలో మొత్తం 260 మందికి పైగా మరణించారు. దీంతో ఈ ప్రమాద ఘటనను దర్యాప్తు వివాదంలో చిక్కుకుంది. పైలట్ తప్పిదమే కారణమన్నట్లుగా ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరిపి.. అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకు రావాలని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో ఎఫ్ఐపీ పేర్కొంది.

# ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం వద్దే ఉండాలి

## ప్రభుత్వానికి ఉండే బాధ్యత ప్రైవేట్‌కు ఎందుకు ఉంటుంది

## పిపిపి విధానంపై గట్టిగా వ్యతిరేకించిన విపక్షనేత బొత్స

**అమరావతి, సెప్టెంబర్24:** ప్రజారోగ్యం, విద్య ప్రభుత్వం చేతిలో ఉంటేనే న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.. మండలిలో విపక్షనేత మాట్లాడుతూ..పీపీపీ మోడ్ లో పెట్టిన కళాశాలలు ఫెయిల్ అయ్యాయని.. ప్రభుత్వం ఆధ్వర్యంలో కళాశాలలకు ఉండే బాధ్యత ప్రైవేటీకరణ జరిగితే ఉండవన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే చరిత్రహీనులుగా మిగులుతామని ఫైర్ అయ్యారు. తాము ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదని.. కానీ విద్య, వైద్యం ప్రైవేట్ విధానానికి వ్యతిరేకమన్నారు.. వీటితో వ్యాపారం చేయాలని ఎవరైనా చూసినా వదిలి పెట్టమన్నారు. తాము ప్రజల మద్దతుతో అధికారంలోకి వస్తామని.. అప్పుడు వాళ్ళ సంగతి చూస్తామన్నారు.. కరోనా లాంటి విపత్తులు సంభవిస్తే స్పెషాలిటీ- ఆస్పత్రుల అవసరం ఉంటుందని.. ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు.. వైద్యాన్ని, చదువును డబ్బులతో సభ్యులు కొలవటం సరికాదన్నారు.. ఏ ప్రైవేట్ సంస్థ అయినా స్వతంత్ర సంస్థ కాదని.. వాళ్ళు ప్రజలకు సేవ చేయటం కోసం పనిచేయరని స్పష్టం చేశారు. చంద్రబాబు ఎప్పుడూ ముఖ్యమంత్రి అయినా ఎంతసేపు ప్రైవేట్ ప్రైవేట్ అంటారని.. ఆయన మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇలాగే చేస్తున్నారన్నారు.. విద్యా, వైద్యం కమర్షియల్ కాదు.. గత ప్రభుత్వ హయాంలో జగన్ తీసుకువచ్చారని మేం మద్దతుగా మాట్లాడటం లేదన్నారు.. మంచి ఎవరు చేసిన మంచి అనాలి.. అందుకే ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు గుర్తుంచుకుంటున్నామని చెప్పారు.. పీపీపీ అంటే వాళ్లకు అద్దెకు ఇవ్వటమే అని మీరే చెప్పారు.. అద్దె ఇంట్లో ఉన్నవాడు ఇల్లు ఎలా చూసుకుంటాడు.. వాళ్లకు బాధ్యత ఉంటుందా..? పోర్టులు కూడా ప్రైవేటీకరణకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ముడిపెడితే ఎలా..? సంక్షేమం ప్రభుత్వ బాధ్యతా? ప్రభుత్వం బేషజాలకు పోకుండా పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. మీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్నాం.. మేం ఎప్పుడు మొదలు పెట్టాం.. కోవిడ్ సమయంలో ఎవరైనా బయటకు వచ్చారా..? మీ నాయకుడు కోవిడ్ సమయంలో హైదరాబాద్ నుంచి బయటకు వచ్చారా..? పూర్తిస్థాయిలో పనులు జరగాలనే కొంత సమయం పడుతుంది కదా? మీరు చేయాల్సిన పనులు ఆపి మాపై నిందలు వేస్తున్నారు.. ఇప్పుడు పెట్టే ఖర్చు ఎవరి జేబులోంచి ఇవ్వటం లేదు. నాబార్డు నిధులు వాడుకోవచ్చు.. మాట్లాడితే పులివెందుల కళాశాలకు ఖర్చు పెట్టారు అంటారు.. అది రాష్ట్రంలో లేరా.. మేం అధికారంలో ఉన్నప్పుడు కుప్పం మున్సిపాలిటీ- మేమే చేశాం.. ప్రజారోగ్యాన్ని ప్రైవేటు- తాకట్టు- పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. అని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మీ లావాదేవీల కోసం, తాబేదార్ల కోసం ప్రైవేటుపరం చేయటానికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు- ప్రకటించి వెళ్లిపోయారు..

# బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలు ఏర్పాటు

**అమరావతి, సెప్టెంబర్24:** బహిరంగ ప్రదేశాల్లో అనధికార విగ్రహాలు ఏర్పాటుపై శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. పులివెందులలో ప్రజా నిధులతో అనధికారికంగా వైఎస్ విగ్రహాలు ఏర్పాటు- చేశారని టీడీపీ సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ విగ్రహాల కూడళ్లు అభివృద్ధి పేరిట కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అనధికారికంగా విగ్రహాలు ఏర్పాటు- చేయకుండా చర్యలు తీసుకోవాలని టీడీపీ సభ్యుడు బి తిరుమలనాయడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని కించపరిచేలా సభ్యులు మాట్లాడారని మండిపడ్డారు. ఇందుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు- విపక్షనేత బొత్స ప్రకటిస్తూ.. సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆపై ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో బహిరంగ ప్రదేశాల్లో 2524 విగ్రహాలను అనధికారికంగా ఏర్పాటు- చేసినట్లు- చెప్పారు. ఇందులో జాతీయ రహదారులపై 38, రాష్ట్ర రోడ్లపై 1671, రాష్ట్ర హైవేలపై 815 ఉన్నట్లు- తెలిపారు. నాయకుల విగ్రహాల ఏర్పాటు-లో నియంత్రణను అమలు చేస్తూ.. 2013, ఫిబ్రవరి 18న జీవో ఎంఎస్ నెంబర్ 18 ద్వారా ప్రభుత్వం కొన్ని నిర్దేశాలతో ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తుచేశారు. పబ్లిక్ రోడ్లు, కాలి బాటలు, పక్క మార్గాలు, ఇతర ప్రజా వినియోగ ప్రదేశాలలో విగ్రహాల ఏర్పాటు-, కట్టడాల నిర్మాణానికి ఎటు-వంటి అనుమతి ఇవ్వరాదని అందులో ఉందన్నారు. హై మాస్ట్ లైట్స్, స్ట్రీట్ లైట్స్, విధ్యుదీకరణ, ట్రాఫిక్, టోల్ మౌలిక సదుపాయాలు, రోడ్ల అభివృద్ధి, సుందరీకరణ వంటి పబ్లిక్ యుటిలిటీ-, సుందరీకరణకు సంబంధించిన పనులకు ఈ నిషేధం వర్తించదని తెలిపారు. మార్గదర్శకాల ప్రకారం అనధికారికంగా ఏర్పాటు- చేసిన విగ్రహాలను తొలగింపును కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు. పులివెందులోని కూడళ్ల సుందరీకరణకు ప్రణాళిక శాఖ రూ. 3.50 కోట్లు- నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. కడప పట్టణంలోని సర్కిళ్లను మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ, డిఎంఎస్ రూ. 7.21 కోట్లు- నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 2019లో ఇచ్చిన జీవో ప్రకారం ఇప్పటి వరకు ఉన్న విగ్రహాలకు ఎటు-వంటి అనుమతి ఇవ్వలేదని.. ఉన్న విగ్రహాలను తొలగించడానికి కూడా అనుమతి ఇవ్వలేదని వెల్లడించారు. అనధికారికంగా ఏర్పాటు- చేసిన విగ్రహాల విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి బీసీ జనార్ధన్ సమాధానం ఇచ్చారు.

# అమరావతిపై వైకాపా కుట్రలు

## మూడు రాజధానుల పేరిట ముక్కలు

## త్వరగా..వేగంగా పునర్నిర్మాణ పనులు

## అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నారాయణ

అమరావతి,సెప్టెంబర్ 24: అమరావతిలో వైకాపా కుట్రల వల్ల జరిగిన విధ్వంసాన్ని సరిచేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. గతంలో పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లు ఇప్పుడు ముందుకు రాలేదని, అందుకే మళ్లీ టెండర్లు పిలవాల్సి వచ్చిందన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు పని చేస్తున్నారని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శాసనభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమరావతిలో సీఆర్డీఏ నుంచి 21 పనులు, ఏడీసీ నుంచి 64 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వం రాజధానిని నిర్వీర్యం చేసి మూడు ముక్కలాట ఆడిందని.. దీంతో అమరావతిలో అడవిలా పెరిగిన చెట్లను తొలగించేందుకు రూ.30 కోట్లు- ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. రాజధానిలో ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి 3,500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 2019కి ముందు పనులు చేసిన కొందరు కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంపై ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రశ్నించారు. పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్ల విషయంలో తేడా ఎందుకు చూపుతోందని అడిగారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపును పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.హడ్కో, ప్రపంచ బ్యాంకు ద్వారా రాజధాని నిర్మాణానికి రుణాలు తీసుకున్నాం. పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయి. పనులు పూర్తయ్యాక ప్రధానిని పిలిచి ప్రారంభోత్సవం చేస్తాం. ఆమదాలవలసలో అమృత్-2లో భాగంగా అక్రమాలు జరిగింది నిజమే. కట్ట నిర్మాణ పనులతో పాటు- మరికొన్నింటి విషయంలో నిధుల దుర్వినియోగం జరిగింది. కమిటీ- నివేదిక వచ్చింది.. దాని ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణ తెలిపారు. ట్రంక్ రోడ్లు, లే అవుట్ రోడ్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్జిల బంగ్లాలు, అధికారులు, ఉద్యోగుల నివాసాలు నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు నెలలుగా వర్షాల వల్ల అమరావతి నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ప్రస్తుతం 10 వేల మంది కార్మికులు అమరావతి పనుల్లో పాల్గొంటున్నారని.. మార్చి 31 నాటికి 3500 ఫ్లాట్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో టెండర్ నిబంధనలు పెట్టామని మంత్రి నారాయణ వెల్లడించారు.విశాఖ మౌలిక సదుపాయాలకు సంబంధించి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయ సమాధానం ఇచ్చారు. జీవీఎంసీని నియోజకవర్గాల ప్రాతిపదికన 10 జోన్‌లుగా విభజించామని... త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రకటించారు. జోనల్ కమిషనర్‌లకు అధికారాలపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విశాఖలో రూ.665 కోట్లతో సీవరేజి ప్రాజెక్ట్‌కు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. జీవీఎంసీ పరిధిలో తాగునీటి కోసం కొత్తగా ప్రాజెక్ట్ అమలు చేయనన్నామని తెలిపారు. విశాఖపట్నంలో డ్రెయిన్లు 4863 కి.మీ మేర అవసరం ఉండగా 3583 కిమీ మేర ఉన్నాయని.. మరో 193 కిమీ మేర డ్రెయిన్ల పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. విశాఖలో రోడ్లు వెడల్పు చేసిన చోట వివిధ కారణాలతో టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింహాచలం టీడీఆర్ బాండ్లపై దేవదాయ శాఖ అధికారులతో చర్చిస్తున్నామన్నారు. తణుకు టీడీఆర్ బాండ్ల వివాదం తర్వాత ఇతర కార్పొరేషన్‌లలో బాండ్ల జారీ ఆలస్యం అయిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# హిందూపూరంలో చేనేతలకు భరోసా

## ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ

## స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ మంజూరు

## ఎమ్మెల్యే బాలకృష్ణతో కలసి సమీక్షించిన మంత్రి సవిత

**అమరావతి, సెప్టెంబర్24:** హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటు-పై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ (ఎస్సీడీపీ) ఏర్పాటు-పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు-, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ.1.44 కోట్లు-, లబ్ధిదారులు రూ.7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టు-కుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు- వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు. సిల్క్ శారీలో పట్టు- ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు- రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు- సాగు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నట్లు- వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు- సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు- ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు- మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని బాలకృష్ణ తెలిపారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్‌ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై శిక్షణ ఇస్తున్నట్టు వివరించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఇది ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. హిందూపురంలో చేనేత కార్మికులకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వ స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ మంజూరు అయ్యిందని తెలిపారు. ఈ క్లస్టర్ ద్వారా 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.

# సాయిపల్లవికి కలైమామణి పురస్కారం



తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఏస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.

# నేడు విడుదలవుతున్న పవన్ ఓజి

## మిరాయ్ థియేటర్ల ఓజి సందడి



పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యధాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.

# నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ

## తమిళ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వంలో అంటూ చక్కర్లు




ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# సైయారా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

## శ్రమ వృధా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన

ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు.. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




# ఓజి కథపై పలు రకాల చర్చలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ సినిమా ఓజి ..యంగ్ దర్శకుడు సుజిత్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. తమిళ భామ ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటించాడు. టాలీవుడ్ సెన్సేషన్ తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను డివివి ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై దానయ్య నిర్మించారు. ఈ సినిమా పూర్తి అవుట్ అండ్ అవుట్ యాక్షన్ సినిమాగా వస్తోంది. ఇక కథ విషయానికి వస్తే ఒకప్పుడు ముంబై మాఫియాను ఏలిన గ్యాంగ్ స్టర్ ఓజి . ముంబై మొత్తాన్ని తన కనుసైగలతో శాసిస్తాడు. కానీ ఒక బలమైన కారణంగా ఉన్నట్టుండి మాఫీయాను వదిలేసి ఎక్కడో దూరంగా బ్రతుకుతుంతాడట. ఓజి వెళ్ళిపోవండం ఇమ్రాన్ హష్మీ మాఫియను తన గుప్పిట్లో పెట్టుకోవాలని, ఆధిపత్యం చెలాయించాలని చూస్తడట. ఈ క్రమంలో ఓజి ఫ్యామిలీ జోలికి వేల్తాడట. దాంతో అజ్ఞాతం వీడి ఈసారి తన కొడుకుని, ఫామిలీని రక్షించుకోవడం కోసం ముంబై తిరిగివచ్చిన ఓజి చేసే విధ్వంసం మాములుగా ఉండదట. ముంబై తిరిగి వచ్చిన ఓజీకి అలాగే ఓమికిమధ్య జరిగే సంఘర్షణ నెక్ట్స్ లెవల్ లో ఉండబోతుందట. కాస్త అటు- ఇటుగా ఈ సినిమా అజిత్ కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ ని పోలిఉంటుందని టాలీవుడ్ సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్ గురించి మాత్రం ఓ రేంజ్ లో చెప్పుకుంటున్నారు.

# పవన్ అభిమానుల సందడే సందడి




హైదరాబాద్ ప్రసాద్ ఐమాక్స్ వద్ద పవన్ కల్యాణ్ అభిమానులు సందడి చేశారు. పవన్ నటించిన ఓజీ గురువారం విడుదల కానున్న సందర్భంగా అభిమానులు ఐమాక్స్ వద్ద భారీ కటౌట్‌ను ఏర్పాటు- చేసి బాణాసంచా వెలుగుల్లో దాన్ని ఆవిష్కరించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ప్రసాద్ ఐమాక్స్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. మరోవైపు బుధవారం రాత్రి 10 గంటల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఓజీ ప్రీమియర్ షోలు ప్రదర్శించనున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ యాక్షన్ మూవీ ఓజి సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రీమియర్ షోస్ టికెట్స్ కు ఎక్కడాలేని డిమాండ్ ఉంది. మరి ముఖ్యంగా నైజాంలో ఒక్కో టికెట్ రూ. 1200 నుండి రూ. 2000 వరకు పలుకుతోందట. పవర్ స్టార్ కొడుకు అకిరా నందన్ క్షవ సినిమాను ఎక్కడ చూడబోతు న్నాడు అనే క్యూరియాసిటీ- అందరిలోనూ నెలకొంది. అకిరా హైదరాబాద్ బాలానగర్ లో ఉన్న మైత్రి విమల్ థియేటర్ లో చూడబోతున్నాడు. అకిరాతో పాటు- దర్శక దిగ్గజం రాజమౌళి, కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కూడా ఈ ప్రీమియర్ కు రాబోతున్నాట్టు- తెలుస్తోంది. అకిరా వస్తుండడంతో ఈ ప్రీమియర్ ను భారీ స్థాయిలో సెలెబ్రేట్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు పవర్ స్టార్ అభిమానులు. మరోవైపు అనకాపల్లి నుండి అమెరికా వరకు ఓజి సెలెబ్రేషన్స్ ను కనివిని ఎరుగని రీతిలో చేస్తున్నారు ఫ్యాన్స్. వింటేజ్ పవన్ కళ్యాణ్ ను మరోసారి సిల్వర్ స్క్రీన్ పై చూడబోతున్నామని ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com